ANDHRA JYOTI Vijayawada. Regd. No. H 543 ఉదయం 122161 ★★ Telephone: 4545

"తెలంగాణా ప్రజాజీవన స్రవంతిలో ప్రముఖ పాత్ర వహించిన.....
కాకతీయ పత్రిక
మాలమాలంలో పత్రికలతోగా తొలిగా వెలువడనున్నది.
త్వరలో....
మొదటి కాకతీయపత్రిక-తెలుగు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

జ్యోతిష్కుల పాట్లు

రంగూన్, అక్టోబర్ 10—బర్మాలో జ్యోతిష్కులంటే మంచి మోజు. కాని, వీరిలో చాలమంది ఈ మధ్య సమస్యలో కాలు వేశారు. ఉథాంట్ సమితి ప్రధాన కార్యదర్శి పదవిని వెంటనే వదిలివెడతానని ఇటీవల చెప్పారు. అది తప్పేసరికి వీరు ఎక్కడ లోపం వున్నదో నని తిరిగి నక్షత్రాలను లెక్కపెడుతున్నారు.

సంపుటి 7 :: సంచిక 101 | విజయవాడ, అక్టోబర్ 11, 1966 మంగళవారం | 6 పేజీలు :: 10 పైసలు

పూనా-వాస్కో ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో తొమ్మిదిమంది మరణం

హుబ్లీ డివిజన్‌లో సోమవారం ఉదయం జరిగిన దుర్ఘటనలో 64 మందికి గాయాలు

బోల్తాపడిన రెండు పెట్టెలలో ఒకటి వంతెనమీదనుంచి కూలిపోయినట్టు వార్త

సికిందరాబాద్ నుంచి ప్రమాదస్థలానికి ప్రత్యేక విమానంలో జనరల్ మేనేజర్ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 10—

పూనా-వాస్కో ఎక్స్‌ప్రెస్‌కు నేటి ఉదయం ప్రమాదం సంభవించగా తొమ్మిది మంది మరణించినట్టు, 64 మంది గాయపడినట్టు ఇక్కడ సౌత్ సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ఈ ఘోర సంఘటన హుబ్లీ డివిజన్‌కు చెందిన బెల్గాం - మిరాజ్ సెక్షన్ లో విమిరాజ్, హైసాల్ స్టేషన్‌ల మధ్య సంభవించింది. ఇది నేటి తెల్లవారుఝామున 4.50 గంటలకు జరిగింది.

రెండు పెట్టెలు బోల్తాపడినవని, అందులో ఒకటి వంతెనమీద నుంచి కూలిపోయిందని, మరి మూడు పెట్టెలు, ఇంజన్, టెండర్ పట్టాలను తప్పిపోయాయని ఇక్కడికి వార్తలు అందాయి.

మిరాజ్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఈ దుర్వార్త తెలియగానే ఇతర రైల్వే డాక్టర్లతో కలిసి ప్రమాద స్థలానికి హుటాహుటిని వచ్చారు. వారు గాయపడిన వ్యక్తులకు ప్రథమ చికిత్స చేశారు.

తర్వాత గాయపడిన ప్రయాణీకులను మిరాజ్ తీసుకునివచ్చి, సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, మిరాజ్‌లోని మిషన్ ఆసుపత్రి చీఫ్ సర్జన్ కూడా ఈ దుర్ఘటన జరిగినచోటుకు వచ్చారు.

హుబ్లీనుంచి మిరాజ్ మెడికల్ వ్యాన్‌తో రక్షణార్థం రైళ్ళు కూడా వెనువెంటనే ప్రమాదస్థలానికి వచ్చాయి.

హుబ్లీ డివిజనల్ సూపరింటెండెంట్ వెంట డివిజనల్ మెడికల్ ఆఫీసర్, ఇతర రైల్వే అధికారులతో సహా హుటాహుటిని అక్కడికి వచ్చారు.

సికిందరాబాద్ నుంచి జనరల్ మేనేజర్ నేటి ఉదయం ప్రత్యేక విమానంలో బయలుదేరి ప్రమాద స్థలానికి వెళ్ళారు. ఆయన వెంట చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, చీఫ్ మెకానికల్ ఇంజనీరు, ఇతర ఉన్నతాధికారులు వున్నారు.

బెంగళూరులోని రైల్వేల భద్రతావిభాగం అదిషనల్ కమిషనర్ శ్రీ వి.వెంకట్రామయ్య ఈ ప్రమాదాన్ని గురించి అక్టోబర్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు మిరాజ్ స్టేషన్‌లో పట్ట సమగ్రమైన విచారణ జరుపుతారని ఇక్కడ రైల్వే అధికారులు తెలియజేశారు.

కేరళ ఎలెక్ట్రికల్ టెక్నీషియన్ బోర్డు ఇంజనీర్ల అసోసియేషన్ అక్టోబర్ తొమ్మిదవతేదీ రాత్రి ఒక ప్రకటనచేస్తూ 12వ తేదీన సమావేశమైనప్పుడు తమ కనీసపు కోర్కెలను అమోదించాలని బోర్డుకు విజ్ఞప్తి చేసినట్టు తిరువేంద్రం వార్త.

నేపాల్ పర్యటన ముగించుకొని స్వదేశం తిరిగివచ్చిన ప్రధాని ఇందిరా గాంధీకి ఢిల్లీ పాలం విమానాశ్రయంలో స్వాగతమిస్తున్న హోమ్ మంత్రి నందా



విద్యార్థుల ఆందోళనల సందర్భంలో పోలీసులు తమ అధికారాలను దుర్వినియోగం చేశారని శ్రీ . వి. కె. కృష్ణమేనన్ వారిపై విరుచుకుపడ్డారు

లోకంతీరు

"ఏం చదువూనా, ఏడిసినట్టుంది, ఒక్క బస్సయినా అంటింపలేకపోయావ్. ఒక్కదుకాణమైనా బూటీ చెయ్యలేకపోయావ్?"

దుర్భిక్షానికి లోనైన రైతులకు తోడ్పాటు

వ్యవసాయాభివృద్ధికి ముఖ్యావసరమని మద్రాసు మంత్రి శ్రీ పి. కక్కన్ సూచన

దక్షిణ రాష్ట్రాల విస్తరణాధికారులసభ ప్రారంభం

మద్రాసు, అక్టోబర్ 10—

దక్షిణాది రాష్ట్రాలలో సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల ప్రధానాధికారుల సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైంది.

మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ పి. కక్కన్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండా వుండాలంటే దుర్భిక్షపరిస్థితుల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడం అత్యావసరమని సూచించారు.

ఈ సమావేశంలో మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రత్యేక వ్యవసాయ కార్యక్రమాధికారులు పాల్గొంటున్నారు. ప్రాంతీయ ప్రాతిపదికపై జరుగుతున్న సమావేశాలలో ఇది మూడవది.

క్రిందటి సంవత్సరం కొన్ని దక్షిణ రాష్ట్రాలలో వర్షాభావ వల్ల సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలలో కొంత లోగడ కలిగిందని మంత్రి శ్రీ కక్కన్ చెప్పారు.

రైతులు పరపతికి యోగ్యతను కోల్పోవడం దుస్థితం దుష్పలితాలలో ఒకటి వ్యవసాయదారులు ఋణాలను తీర్చలేకపోయారని, కొత్త ఋణాలు పొందడానికి అనర్హులైనారని శ్రీ కక్కన్ చెప్పారు.

తనకు రావలసిన బాకీయాలు వెనక్కి పోవడంవల్ల సహకార పథకాలలో అధికభాగం విత్తనాలను ఎక్కువగా వసూలు చేయలేక ఋణాలు తీసుకున్న వ్యవసాయదారులు కూడా ఈ తరుణంలో కొత్త అప్పులను పొందలేకపోయారని ఆయన తెలిపారు.

అధిక పంటనిచ్చే వరి విత్తనాలను సమకూర్చడానికి విత్తనాల క్షేత్రాలను పెంచడం అత్యావసరమని ఆయన సూచించారు.

(మిగతా 6 వ పేజీలో)

రాష్ట్రంలో కాంగ్రెసు టిక్కెట్లకోసం వెయ్యికి పైగా దరఖాస్తులు

శ్రీ నీలం సంజీవరెడ్డి దరఖాస్తు పంపలేదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 10—

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న జనరల్ ఎన్నికలలో పోటీచేయడానికి 287 అసెంబ్లీ సీట్లకు, 41 లోకసభ సీట్లకు కాంగ్రెసు టిక్కెట్లకోసం నేటి రాత్రివరకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి వెయ్యికిపైగా దరఖాస్తులు దాఖలు అయ్యాయి.

కేంద్ర రవాణామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అసెంబ్లీకి గాని, లోకసభకు గాని పోటీచేయడానికి దరఖాస్తు చేయకపోవడం ముఖ్య విశేషం.

నేడు దరఖాస్తు చేసినవారిలో గుంటూరు లోకసభ సీటుకు శ్రీ కొత్త రఘురామయ్య, మంగళగిరి అసెంబ్లీకి శ్రీ డి. రమాకాంతరావు, వెంసూరు అసెంబ్లీ సీటుకు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ లక్కినేని వెంకటనరసయ్య వున్నారు.

దరఖాస్తులు అందచేయడానికి తుది రోజు అయిన నేడు 481 దరఖాస్తులు అందినవి.

ఈ విషయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీతిమ్మారెడ్డి పత్రికలవారికి తెలుపుతూ ఈ ఒక్కరోజున దిసాజిట్టు ద్వారాను, దరఖాస్తు రుసుము ద్వారాను వచ్చిన సొమ్ము అరు లక్షల రూపాయలవరకు వుండగలదని తాను భావిస్తున్నానన్నారు.

ఈ దరఖాస్తుల సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెసుకు 12 లక్షల రూపాయలదాకా వచ్చి వుంటుందని అంచనా వేస్తున్నారు.

నేడు దరఖాస్తుదారుల సంఖ్య బాగా హెచ్చుగా వున్నందున దరఖాస్తుల స్వీకారం గడువును సాయంత్రం ఏడు గంటల నుంచి రేపటి వరకు ఒక గంటసేపు పొడిగించారు.

కాంగ్రెసు పార్టీకి చెందిన యిప్పటి శాసన సభ్యులలో ఒకరిద్దరిని మినహాయిస్తే మిగతా వారు తాత్కాలిక టిక్కెట్ల కోసం దరఖాస్తు చేశారు. మంత్రులు కూడా అంతా దరఖాస్తులు పెట్టారు. అయితే వీరి యోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ కారణంగా ఒకరిద్దరు కొత్త నియోజకవర్గాలకు దరఖాస్తులు పెట్టవలసివచ్చింది.

లోగడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పిఠాపురం నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.

కాని ఆ నియోజకవర్గాన్ని సత్తెనపల్లికి కలిపివేసినందున శ్రీ బ్రహ్మానందరెడ్డి నరసరావుపేట నియోజకవర్గానికి దరఖాస్తుచేశారు.

కొందరు మంత్రులు స్వతంత్రంగా తమ నియోజకవర్గాలను మార్చుకున్నారు.

మంత్రి డాక్టర్ జి. చెన్నారెడ్డి హైదరాబాదులోని అడ్డగుట్ట నియోజకవర్గానికి మారారు.

మంత్రి శ్రీ గుడిమూర్తి సికిందరాబాద్ కంటోన్మెంట్ నుంచి పైరతబాద్‌కు మారారు.

శ్రీమతి సదాలక్ష్మి కామారెడ్డి నుంచి సికిందరాబాద్ కంటోన్మెంటు (ఇప్పుడది రిజర్వుడునీటు)కు మారారు.

లోగడ భీమునిపట్నం నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ పి. వి. జి. రాజు ఈ సారి విజయనగరం నియోజక వర్గానికి దరఖాస్తు చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి వాయిల్పాడు నియోజక వర్గంనుంచి పోటీకి దరఖాస్తు పెట్టారు.

మంత్రులలో ఎవరైనా ఒకటి కంటె హెచ్చు నియోజక వర్గాలనుంచి పోటీకి దరఖాస్తులు చేశారోలేదో తెలియలేదు.

కాని మంత్రుల నియోజక వర్గాలలో కూడా ఒకరుకంటె హెచ్చు దరఖాస్తుదారులున్నారనితెలుస్తున్నది.

శ్రీ తిమ్మారెడ్డి నేడు పత్రికలవారితో మాట్లాడుతూ సెప్టెంబర్ 28 వ తేదీ గలభా జరగకుండా వుంటే ఇంకా హెచ్చు దరఖాస్తులువచ్చి వుండేవన్నారు.

తానుగాని, శ్రీ బ్రహ్మానందరెడ్డిగాని ఒక టికంటె ఎక్కువ నియోజకవర్గాలకు దరఖాస్తు చేశారో లేదో శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించలేదు.

దిసాజిట్టు సొమ్ము చెల్లించే శక్తి లేనందున తాము దరఖాస్తులు పంపలేక పోతున్నామని చెప్పినవారు తమకు తాబీదులు వ్రాశారని శ్రీ తిమ్మారెడ్డి చెబుతూ, వారి పరిస్థితిపట్ల తమకు సానుభూతి వున్నదని, అయితే కాంగ్రెసుపార్టీ పట్టుల విశాలంపైనే ఆధారపడవలసి వున్నదని, ఇకర వివరాలు లేవని అన్నారు.

నేటి దరఖాస్తుదారులలో ముఖ్యులు వీరు: శ్రీ కె. రఘురామయ్య - గుంటూరు లోకసభ సీటు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఇప్పటి మెంబర్). శ్రీ టి. వెంకటస్వామి. అనంతరెడ్డి తిమ్మం లోకసభ సీటు.

శ్రీ లగడపాటి కోటయ్య, శ్రీ యన్. లోకేష్, శ్రీ జి. రామస్వామి, శ్రీ వడ్డే నాగేశ్వరరావు, చీరాల అసెంబ్లీ సీటు శ్రీ డి. రమాకాంతరావు మంగళగిరి; శ్రీ జలగం వెంగళరావు, శ్రీ లక్కినేని వెంకటనరసయ్య వెంసూరు అసెంబ్లీ సీటు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అసెంబ్లీకి గాని, లోకసభకు గాని పోటీ చేయడానికి దరఖాస్తు చేయలేదు.

ఆయన దరఖాస్తు పెట్టకపోవచ్చునని ఇక్కడ రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన రాష్ట్ర రాజకీయపరిణామాలను గమ

(మిగతా 4 వ పేజీలో)

ధరల స్థిరీకరణకు వ్యాపారుల తోడ్పాటు

ముఖ్యమంత్రికి సమర్పించిన పత్రంలో వాణిజ్యవర్గం సాధక బాధకాల వివరణ

ప్రధాన వ్యాపార కేంద్రాలలో రీజినల్ కమిటీలు ఏర్పాటు చేయడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 10—

రాష్ట్రంలో ధరల స్థిరీకరణకు తాము స్వయంగా చర్యలు గైకొనగలమని, ఇందుకు సంబంధించి ప్రధాన వాణిజ్య కేంద్రాలలో "రీజినల్ కమిటీ"లను నెలకొల్పగలమని వ్యాపారులు ప్రభుత్వానికి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ వ్యాపార సంఘాల సమావేశం నేడిక్కడ జరిగింది. వ్యాపారులమీద ప్రభుత్వం సాగిస్తున్న దాడులవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి ఈ సమావేశంలో చర్చించారు.

రాష్ట్రంలో దొంగవ్యాపారులమీద సి. ఐ. డి. ప్రత్యేకంగా సాగించిన దాడి పలితంగా ఈ సమావేశం ఏర్పాటుచేశారు.

గత రెండు మాసాలలో రాష్ట్రంలో ధరల పట్టికను ప్రదర్శించవలసినదని ఆహార శక్తి నిరోధక చట్టం క్రింద వందలమంది వ్యాపారులను అరెస్టు చేయడం జరిగింది.

పోలీసు చర్యలకు వివిధ పట్టణాలలో వ్యాపారులు నిరసనలు తెలియజేశారు. ఇప్పుడు వారు స్వయంగా కొన్ని సృష్టమైన ప్రతిపాదనలతో ముందుకు వచ్చారు. ఈ ప్రతిపాదనల ప్రకారం ధరల స్థిరీకరణకు ఆహారవస్తువుల శక్తి నిరోధానికి వ్యాపారవర్గం పూర్తి బాధ్యత వహిస్తుంది.

ఈ విషయంలో బాధ్యత తీసుకోడానికి ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యను, దాని అనుబంధాలను ప్రభుత్వానికి సలహా ఇచ్చే సంస్థలుగా గుర్తించాలని నిర్ణయించారు.

ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో ధరల పట్టిక ప్రదర్శన ఎంత అవసరమైన విషయమో వివరించడం జరిగింది.

దీనిని ఆచరణ సాధ్యం చేయాలంటే ధరల జాబితా ప్రదర్శన కానప్పుడు చాలా పరుగు పరిచయాలని వారు అన్నారు. దాదాపు రెండు వేల వస్తువుల ధరలు ప్రదర్శించడం అసంభవమైన విషయంగా వారు చెబుతున్నారు. దీనికి బదులు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక వస్తువుల ధరలు ప్రదర్శించేట్టు ఉత్తరువుచేయాలని వారు ఆ మెమొరాండంలో కోరారు.

ధరల పట్టికమీద సంతకంలేనే సాంకేతిక కారణాలను పురస్కరించుకొని ఎటువంటి ఆరోపణలుగాని, ప్రాసిక్యూషనుగాని చేయవద్దని వీరు విజ్ఞప్తి చేశారు.

"శక్తి" అనే మాటకగల అర్థానికి సంబంధించి చాలా అపోహలు ఏర్పడ్డాయని ఈ సమాఖ్య చెప్పుకున్నది. ఈ శక్తికి ఎవరికి బాధ్యులుగా కర్తయింపబడాలి అన్న విషయం కూడా అస్పష్టంగా ఉన్నదని వారు అన్నారు. అనేక సందర్భాలలో అధికారులుగాని, వ్యాపారులుగాని ఒక ప్రత్యేక వస్తువు ఎప్పుడు శక్తి వస్తువుకింకిది వస్తువులో కూడా నిర్ధయించలేని సంపటాలు ఉన్నాయని వారు ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

"సమితిలో చైనా సభ్యత్వాన్ని విరోధించకండి"

అమెరికాకు బ్రౌన్ విజ్ఞాపన

న్యూయార్క్, అక్టోబర్ 10— సమితిని శాంతిసాధక సంస్థగా పటిష్టంచేసే విధిత్రం అవ్రవంచ సంస్థలో చైనా సభ్యత్వాన్ని విరోధించవలదని అమెరికాకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ జార్జి బ్రౌన్ విన్న విజ్ఞప్తి చేశారు.

ఒక విందు సందర్భంగా విన్న రాత్రి ఆయన ప్రసంగిస్తూ సమితి అధికారాన్ని సుస్థిరంచేయడం ఎలాగన్నదే ఇప్పుడు సమస్య అని, సమితిలో చైనాకు ఎంత త్వరగా స్థానం లభిస్తే అంత మంచిదని ఆయన అన్నారు. సమితిలో స్థానం లభించినప్పుడు మావోవలెనే చైనా కూడా అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన అన్నారు. ఈ విషయంలో అమెరికా ముందంజ వేయవలసినదని ఆయన సూచించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "పార్మోజా సమస్యను విడిగా పరిశీలించాలి. చైనా తరపున మరొకదేశం ప్రాతినిధ్యంవహించడం సాధ్యంకాదు. చైనాకు వెంటనే దాని స్థానం లభించాలి."

"నాటో"ను మరింత శక్తివంతం చేయాలని మొన్న ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన ప్రకటనను ఆయన బలపరచారు. అట్లాంటిక్ రాజ్యాల సహకారంలోనే బ్రిటన్ శాంతి వ్యక్తం వున్నదని శ్రీ బ్రౌన్ పేర్కొన్నారు.

నలుగురు ఇజ్రాయెల్ సైనికుల దుర్మరణం

జెరూసలెం, అక్టోబర్ 10— ఇజ్రాయెల్-జోర్డానియన్ సరిహద్దులలో ప్రయాణిస్తున్న ఒక ఇజ్రాయెల్ సైనిక శకటం పేల్చబడిన పరిణామంగా దానిలోని నలుగురు సైనికులు మరణించారు. ఈ గస్తీదళంలోని మిగిలిన ఇద్దరు సైనికులు గాయపడ్డారని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి వెల్లడించారు.

1966 అక్టోబర్ 11 మంగళవారం
శ్రీ విశ్వావసు సంవత్సర
భాద్రపద బహుళ ద్వాదశి
ద్వాదశి : రా॥ 8.02 మఘ : సా॥ 4.00
వర్జ్యం : రా॥ 6.56 నుంచి 8.21 వరకు
1966 అక్టోబర్ 12 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
భాద్రపద బహుళ త్రయోదశి
త్రయోదశి: సా॥ 4.31 పుబ్బ : ఉ॥ 8.10
వర్జ్యం : మ॥ 3.31 నుంచి 4.56 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మైసూరు, మహారాష్ట్ర వివాదం

కాంగ్రెస్ కార్యవర్గం మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై ఉభయ రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన తీర్మానం చేయడం హర్షించవలసిన విషయమే. దీని తో ప్రస్తుతానికైనా వివాదం సద్దుమణిగిపోవచ్చు.

మైసూరుకు చెందిన 814 గ్రామాలతో సహా రెండు జిల్లాలు తనకు రావాలని మహారాష్ట్ర కోరుతున్నది. వీటికి బదులు తాను 260 గ్రామాలను మైసూరుకు ఇస్తానంటున్నది. మైసూరు ఇందుకు వ్యతిరేకిస్తున్నది. ఈ వివాదాన్ని తేల్చడానికి కేంద్రప్రభుత్వం ఒక ఏక సభ్య సంఘాన్ని త్వరలో నియమించాలని కాంగ్రెసు కార్యవర్గం కోరుతూ మొన్న తీర్మానం చేసింది.

కార్యవర్గం ఇదివరలోనే ఇట్టి తీర్మానం మొదటి చేయకపోలేదు. కాని, అది మైసూరుకు సుతరామూ ఇష్టంలేదు. దాని పై మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం భారీ యెత్తున సత్యాగ్రహోద్యమంకూడా నడిపింది. ఆ తర్వాత కార్యవర్గం ఆదేశాన్ని అనుసరించి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకసభ్య సంఘం పరిశీలనాంశాలను నిర్ణయించడానికి చర్చలు జరిపారు. వారు రెండుసార్లు సమావేశమై చర్చలు జరిపినా ఏకాభిప్రాయానికి రాలేకపోయారు. చివరికి వివాదాన్ని తిరిగి కార్యవర్గం నిర్ణయానికే అప్పగించారు.

ఇప్పుడు కార్యవర్గం చేసిన కొత్త తీర్మానానికి, పాతదానికి తేడా వుంది. కొత్త తీర్మానం ప్రకారం ఏకసభ్య సంఘం కాను పరిశీలించవలసిన అంశాలను కానే నిర్ణయించుకుంటుంది. అయితే, అది ఇంతకుముందు జరిగిన రాష్ట్రాల పునర్విభజనకు సంబంధించిన ప్రధానాంశాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు చేస్తుంది. అంటే భాషా ప్రాతిపదికపై ఆధారపడి నిర్ణయాలకు వస్తుందన్నమాట. అట్టి నిర్ణయాలకు రావడానికిముందు ఉభయ పక్షాల వాద ప్రతివాదాలను అది ఆలకిస్తుంది కూడా.

కాంగ్రెసు కార్యవర్గం కోరినట్టు మరి రెండు వారాలలోనే కేంద్రం ఏక సభ్య సంఘాన్ని నియమించవచ్చు. కాని, దాని నివేదిక రావడానికి మాత్రం ఏడాదికి తక్కువ పట్టదనే తెలుస్తున్నది. ఇదికూడా ఒక విధంగా మంచిదే. మరి నాలుగైదు నెలలలో ఎన్నికలు రానున్నాయి. ఈలోగా ఏకసభ్య సంఘం ఏ విధంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఏదో ఒక రాష్ట్రానికి మనస్తాపం కలగక తప్పదు. ఎన్నికల సందర్భంలో ప్రతిపక్షాలు దీన్ని స్వప్రయోజనానికి వినియోగించుకునే అవకాశం పూర్తిగా వుంటుంది. ఇప్పుడు అట్టి అవకాశం ఏ పార్టీకీ లేకుండా చేసినట్టు అవుతున్నది.

ఇప్పుడైనా, ప్రతిపక్షాలు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయాన్ని నిందిస్తూ ప్రచారం చేసే అవకాశం లేకపోలేదు. ఈ విషయాన్ని మైసూరు ముఖ్యమంత్రికూడా అంగీకరించారు. అందుచేత, కాంగ్రెసు ప్రతిపక్షాల ప్రచారాన్ని సమర్థంగా, సమైక్యంగా ఎదుర్కోవలసివుంటుంది. ముఖ్యంగా ఈ బాధ్యత రెండు రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలపై, ప్రభుత్వాలపై వుంది. మొత్తం దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని అవి సమైక్య భావంతో వ్యవహరిస్తే ప్రతిపక్షాల ఎత్తుగడలను పమ్మచేయడం కష్టం కానక్కరలేదు. అసలు సరిహద్దు వివాదంపై ఒక రాష్ట్రంలోని ప్రతిపక్షాల ప్రచారంలో మరొక రాష్ట్రంలోని ప్రతిపక్షాల ప్రచారం వృథా కాగలదు కూడా. ఈ అవకాశాన్ని రెండు రాష్ట్రాలలో కాంగ్రెసు చాకచక్యంగా వినియోగించుకోవాలి. ఏదో కొన్ని గ్రామాలు మరొక రాష్ట్రానికి పోయినంత మాత్రాన దేశానికి కాగల నష్టమేమీ లేదన్న అంశాన్ని ప్రజలకు నచ్చచెప్పగలగాలి.

ఆహార పదార్థాల పరిరక్షణ

ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయగానే సరిపోదు. వాటిని నిల్వచేసినప్పుడు చెడిపోకుండా వుంచే పద్ధతులను కనుగొనాలి. మన దేశంలో వివిధ ప్రదేశాల శీతోష్ణ స్థితులకు, ఇతర పరిస్థితులకు తగిన ఇట్టి పద్ధతులను కనుగొనే బాధ్యత మన శాస్త్రవేత్తలదే.

ఆహార ధాన్యాలను ఎంతో శ్రమకోర్చి, వ్యయానికి వెనుదీయక పండిస్తున్నాము. కాని, వాటిలో చాలభాగం మనకు దక్కడంలేదు. పొలంనుంచి ఇంటికి చేరేలోగా, ఇంటికి చేరిన తర్వాతకూడా ఎన్నో దశలలో, ఎన్నో విధాలుగా ధాన్యం నష్టమైపోతున్నది.

ఇదేవిధంగా పండ్లు, కాయగూరలు మొదలైనవికూడా. పండిస్తున్న వాటిలో పరిగణించదగిన శాతమే మనకు అందకుండా పోతున్నది. అదేవిధంగా గ్రుడ్లు కూడా నూటికి అయిదునుంచి పదివంతులచొప్పున చెడిపోయి నిరుపయోగమవుతున్నట్టు అంచనా.

కనీసం గ్రుడ్లనిల్వకు సంబంధించినంత వరకు వాటిని శాస్త్రీయమైన పద్ధతులలో చెడిపోకుండా నిల్వచేసే కొత్త పద్ధతిని మైసూరులోని కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ కనుగొన్నదట. పెట్రోలియంతో తయారైన ఒకానొక నూనెలో గ్రుడ్లను ముంచి తీసి ఆరబెట్టడంవల్ల సాధారణ శీతోష్ణ స్థితిలో నెలరోజులపాటు నిల్వచేయవచ్చునని వారు కనుగొన్నారు.

దేశంలో గ్రుడ్లను అధికంగా ఉత్పత్తి చేసి, ఎగుమతి చేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. మైసూరు సంస్థ పరిశోధనల ఫలితాలను అనుసరించడం వల్ల మన రాష్ట్రంలోని ఉత్పత్తిదారులు మరింత లాభసాటిగా వ్యాపారం చేయడం సాధ్యం కావచ్చు.

స్పేర్ పార్టుగా గుండెకాయ

"పుట్టుక మది దప్పిన మొదటి వేల్పు" అని బ్రహ్మదేవుని మన పెద్దన్నగారు ఊరకనే నిరసించలేదు. మతిమాలిన ధోరణిలోనే ఆ సృష్టికర్త వ్యవహరిస్తూ వుంటాడు.

లేకపోతే, ఏమిటి చెప్పండి? రెండు కళ్ళు, రెండు చెవులు, రెండు ఊపిరితిత్తులు, రెండు "కిడ్నీలు" మనకు పెట్టినవాడు రెండు గుండెకాయలను పెడితే, తన సొమ్మేదో పోయేదా? మరొక గుండెకాయ వద్దకు వచ్చేసరికి పిసినిగొట్టులనాన్న ఎందుకు చూపినట్టు?

ఒక కన్నుపోతే రెండవ దానితో, ఒక చెవి దెబ్బతింటే రెండవ దానితో, ఒక ఊపిరితిత్తి పనిచేయడం మానితే రెండవ దానితో, ఈ విధంగా మనం మరి కొన్నేళ్ళపాటు ఎలాగో బ్రతకగలుగుతున్నాము. ఇదే విధంగా రెండవ గుండెకాయను పెడితే, ఒకటి ఆగిపోయినా, రెండవదానితో మరికొంతకాలం పాటు కాలక్షేపం చేయడం సాధ్యపడి వుండేది కాదా?

బ్రహ్మదేవుని వెనకవేసుకుని కొందరు ఆయన అనాలోచిత చర్యలలోకూడా ఏదో పరమార్థం వున్నట్టు ఫిర్యాదు వ్యాసాలు చేస్తారనుకోండి. ఎలాగో విని, ఎన్ని విషయాలో గ్రహించి, ఆ తాత్పర్యాలనే ముక్తసరిగా మాట్లాడ్డమే విజ్ఞత కాగలదట. అందువల్లనే రెండు చెవులను, ఒక నోటిని అదిచేయడం మనకు అమర్చడం జరిగిందట! మరి ఈ విధంగా ఆలోచించినా, రెండు హృదయకోశాలను పెట్టవలసింది కాదా? హృదయ ద్వయం వుంటే ప్రపంచంలో ప్రేమ పెరిగేది కాదా? కారుణ్యం పెరిగేది కాదా?

హృదయకోశం విషయంలో బ్రహ్మదేవుడు చేసిన ఈ అవివేకపు పనిని సరిదిద్దడానికి మన శాస్త్రవేత్తలు చిరకాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కృషిలో వారు ఇప్పటికే కొంతమేరకు విజయాన్ని సాధించగలిగారుకూడా. రెండవ గుండెకాయను ఊతమిచ్చి, దానిని మరికొంతకాలం పనిచేయించడానికి కొన్ని పద్ధతులను, పరికరాలను ఇదివరలోనే కనుగొన్నారు. ఇప్పుడు కొత్తగా దెబ్బతిన్న యంత్రభాగంలో స్పేర్ పార్టువలె పనిచేయగల [illegible] వారు నిర్మించగలిగినట్టు [illegible] వార్త వచ్చింది. [illegible] రోజులపాటే జబ్బుపడిన [illegible] ఒక స్పేర్ పార్టును వారు [illegible]!

ప్రపంచ రాజకీయాలు

సమితి సాఫల్యానికి అమెరికా అవరోధాలు

మొన్న ప్రారంభమైన సమితి సమావేశం 21వది. పరిస్థితులు సరిగా వుంటే, సమితి క్రమంగా బలపడుతున్నందుకు. ఇంతకాలం నిలబడినందుకు చాలా మంది సంతోషించి వుండేవారు. ఎందువల్లనంటే గత 20 సంవత్సరాలుగా జరిగిన సంఘటనలను చూస్తే, ఈ ప్రపంచ సంస్థ 21వ వార్షికోత్సవం చేసుకునేవరకు పుట్టుందని ఎవ్వరు అనుకోలేదు. ఈ సంస్థకు ఇప్పుడు "మెజారిటీ"వచ్చినప్పటికీ, అందుకు సంతోషించవలసిన స్థితిలో ఇప్పటికీ అది లేదు.

అరకు, విరాళము కూడా ఇప్పుడు సమితి అవకాశం కలిగిస్తున్నది. ఈ విషయాన్ని ఎవరో కాదు. సమితి ప్రధాన కార్యదర్శే చెప్పాడు. ప్రపంచంలోని ప్రతి బాధ్యతాయుత ప్రభుత్వం, ప్రతి నాయకుడు మరొక "ఫోరం" పాటు సమితి ప్రధాన కార్యదర్శిగా వుండవలసిందిగా అయనను కోరాడు. రెండవసారి సమితి ప్రధాన కార్యదర్శిత్వాన్ని సాగించడానికి ఉథాంట్ వైముఖ్యానికి కొన్ని ముఖ్య కారణాలుకూడా వున్నాయి. వాటిలో ఒకటి సమితిలో చైనా సభ్యత్వ సమస్యపై పశ్చిమరాజ్యాలు ఒక ఒప్పందానికి రాలేకపోవడం. ఇప్పటి సమావేశం ఎజెండాలోని 98 అంశాలలో ఇది కూడా ఒకటి. ఈ సమావేశం ముగిసేలోగా ఈ సమస్య పరిష్కారం కాగలదన్న గ్యారంటీ నిస్సందేహంగా లేదు. యథాప్రకారంగా చైనా తరపున ఫార్మోసాలోని చాంగ్ ప్రభుత్వమే మాట్లాడుతుంది.

హాస్యాస్పదం

నిజానికి, అతి చిన్నదేశమైన సైప్రస్‌కు సమితిలో సభ్యత్వం వున్నప్పుడు చైనాకు సభ్యత్వం లేకపోవడం హాస్యాస్పదం. అయితే, ఈ లోపం సమితిది కాదు — దాన్ని తన కీలుబొమ్మగా భావిస్తున్న ఒక పశ్చిమరాజ్యానిది. బహుశా ఈసారి చైనా ప్రాతినిధ్య సమస్య జనరల్ అసెంబ్లీవస్తే (ఇది వ్రాసే సమయానికి రాలేదు) అమెరికా మిత్రరాజ్యమైన బ్రిటన్‌తో పాటు చాలా రాజ్యాలు అమెరికాకు వ్యతిరేకంగానే వోటుచేస్తాయి.

పోతే, ఈ సమస్యపై అమెరికా ప్రభుత్వం తన ప్రజల అభిప్రాయాన్ని అయినా ప్రతిబింబిస్తున్నదా అంటే అదీలేదు. ఈ అవరోధాన్ని తొలగించకపోతే, ప్రపంచశాంతికి సంబంధించిన ఏ సమస్యపైన సమితి సరైన చర్య తీసుకోలేదు.

సమితిలో నిస్పృహకు మరొక కారణం వియత్నామ్‌కో యుద్ధం. మొన్న సమితిలో మాట్లాడిన ప్రతినిధివర్గ నాయకుడు సమితిపై వియత్నామ్ వీడిన పడుతున్నవని పేర్కొన్నారు. అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ కూడా తన ప్రసంగంలో ఈ విషయానికి ఎక్కువ ప్రాధాన్య మివ్వక తప్పలేదు. కాని, తమాషా ఏమంటే, వియత్నాం సమస్య సమితి ఎజెండాలో లేనేలేదు; వుండకుకూడా. ఎందువల్లనంటే, ఉత్తర వియత్నామ్ విదేశాంగ మంత్రి శ్రీ ఫామ్ వాన్‌దాంగ్ మాటలలో చెప్పాలంటే, "వియత్నామ్ సమస్యకో జోక్యం కల్పించుకొనే హక్కు సమితికి లేదు."

ఫ్రెంచి విదేశాంగ మంత్రి మర్సిల్ రూచ్ కూడా



వియత్నాం సమస్య సమితి పరిధిలోనిది కాదన్నాడు.

ఎందువల్లనంటే, 1954లో జరిగిన జెనీవా ఒప్పందం సమితి అధ్వర్యంలో జరగలేదు. ఎందువల్లనంటే, దానిలోని కొన్ని రాజ్యాలకు సమితిలో సభ్యత్వంలేదు. వాటిలో చైనా ముఖ్యమైనది. మరి, ఇందుకు కారణభూతమైన అమెరికాను మనమిక్కడ ఎత్తిచూపించక తప్పదు. చైనాకే కనుక సమితిలో సభ్యత్వం వుంటే వియత్నామ్‌పరిస్థితి ఇప్పటివలె వుండేదికాదనడం నిస్సందేహం. మరి, వియత్నామ్ విషయంలో సమితికి క్యాపిటల్ అవకాశంలేకపోయిందంటే, గత పదిహేను సంవత్సరాలుగా సమితిలో చైనాకు స్థానం లేకుండాచేస్తున్న అమెరికాయే అందుకు బాధ్యతవహించాలి.

షరతులతో కూడిన శాంతి

అయితే, వియత్నామ్‌లో సమితి జోక్యాన్ని అమెరికా కోరుతున్నదంటే, కేవలం శాంతిని సాధించాలన్న సద్భావంతోకాదు — ఆ శాంతిని తన షరతులపై సాధించాలన్న దురద్దేశంతోనే. అది సాధ్యంకావందున, జెనీవా ఒప్పందాన్ని ధ్వంసంచేయడానికే ఇప్పుడు అమెరికా కృషి చేస్తున్నది.

కాగా, సమితి 21వ సమావేశం తన పూర్వపు వాటివలె నిష్ఫలం కాకుండా వుండాలంటే చైనా ప్రాతినిధ్యం విషయంలో అమెరికా ధోరణిని అది మార్చగలగాలి. చైనాతో చర్చకు అమెరికా దిష్టపడుతుంటే, అందుకు సమితిని మించిన వేదిక లేదు.

కాగా, సమితి సభ్యత్వంపట్ల చైనాకు ఆసక్తి లేదని కొందరు అనవచ్చు. సంవత్సరం క్రితం అది పూర్తిగా నిజమేగాని, ఇప్పుడు కాదు, అయితే, ఈ వాదం నిజమో కాదో తేల్చడానికి న్యాయశాస్త్రజ్ఞుడైన చైనాకు గందాని పరిజ్ఞస్థానాన్ని సమితిలో దాకిచ్చిచూడడమే.

వియత్నాం యుద్ధమే లేకపోతే ప్రపంచపరిస్థితి యథాస్థితికి రావడానికి ఈ 21వ సమావేశం ఎంతో తోడ్పడివుండేది.

కారుచీకటిలో కాంతి పుంజాలు

పోతే, ఇంత కారుచీకటిలోను ఒక కాంతి పుంజం కనవస్తున్నది. అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధంపై ఒప్పందం కుదరకుండా అడ్డుగానే ఏ పక్షమైనా పశ్చిమరాజ్యాలు తీసుకోరాదని రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో ప్రతిపాదించిన తీర్మానాన్ని అమెరికా బలపరచడం ముదావహం. ఈ తీర్మానాన్ని రష్యాతో కలిసి, తాను కూడా ప్రతిపాదించగలనని అమెరికాతెలపడం మరింత సంతోషదాయకం.

అయితే, అణ్వస్త్రాలు హెచ్చుగా వున్నది అమెరికా, రష్యాలకే కాబట్టి, వాటి వ్యాప్తి ఆ రెండు రాజ్యాలకు యిష్టం వుండదుకాబట్టి, అవి ఇలాంటి తీర్మానాన్ని బలపరచడంలో విశేషంలేదని కొందరు నిరాశావాదులు అనవచ్చు. అయితే, అణ్వస్త్రాలవ్యాప్తివల్ల అమెరికాకాగాని, రష్యాకుగాని ఒరిగేదేమీలేదుకాబట్టి అవి ఈ విషయంపై ఒప్పందానికిరావడమే విశేషం.

ఈ సందర్భంలో సమితి సమావేశం ప్రారంభంలో కాకతాళీయంగా జరిగిన ఒక సంఘటన చెప్పుకోదగింది. రోమ్‌లో జరిగిన నాటో రక్షణ మంత్రిమండలివారు పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాలను ఇవ్వరాదని నిర్ణయించారు.

ఇక, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని భూగర్భ పరీక్షలకు విస్తరింపజేయడానికి సంప్రదింపులకూడా అగ్రరాజ్యాలమధ్య ఒప్పందం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, ఇంత మాత్రాన అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై సమగ్రమైన ఒప్పందానికి అడ్డుకులన్నీ తీరినట్టుకాదు. అణ్వస్త్రాలను పెంపొందించుకోవాలన్న ప్రాన్సు దురాశ ఒకటి వున్నది. చైనా అణ్వస్త్ర సమస్యకూడా వున్నది, అయితే, ఇటీవలే చైనాను సమితిలో చేర్చడంవల్లనే పరిష్కారం కాగలదు.

ఈ సమస్య లన్నిటి పరిష్కరించడంపైనే సమితి సాఫల్య వైఫల్యాలు ఆధారపడి వుంటాయి.

'ఎర్రటేపు' వెర్రితలలు; అధికారుల అలసత్వం

భారత ప్రభుత్వపు ఒకానొక మంత్రిత్వశాఖలో పనిహాదారుగా పనిచేయడానికి ఒక పాశ్చాత్య విద్యావంతు వచ్చాడు. రెండేళ్ళు పనిచేసి తన దేశానికి వెళ్ళిపోతూ ఉపచే కొత్తగా ఇక్కడికి వచ్చిన తన దేశానికి ఒకరికి ఈ వార్నింగ్ ఇచ్చాడట. "ఇక్కడ-ఇండియాలో పేరయినవని కాదనుంటే కాగితంమీద వ్రాయమంటాడు. కాగితంమీద వ్రాసి ఇస్తావా, దానితో ఒక పైలు ప్రారంభం చేస్తాడు. జాగ్రత్త!!"

అక్షరలక్షలు చేసే మాటలివి.

లేకపోతే - ఒక్క కేంద్ర సమాచార, ప్రసార శాఖలో 1952 నుంచి అలా దీక్కూ మొక్కూ లేకుండా పడివుండిన పైళ్ళు వందలవేలా? ప్రత్యేకమయిన అవీ పడును నియమించితే-ఇతడు సుమారు పాతికవేల పైళ్ళను అవసరమైన వాటివిగా నిర్ణయించి తగలబెట్టేశాడు. ఇందువల్ల 750 ఎకరపు అడుగుల చోటు-తగుమాత్రంగా ఏళాలమైన ఇలు కట్టగల్గినంత చోటు ఖాళీ అయింది! ఇటు కేంద్రంలో, అటు రాష్ట్రాలలో-ఈ పైళ్ళు "నిర్వంస" కార్యక్రమానికి పూనుకుంటే - బోలెడంత చోటు మిగులుతుంది. ఇలా ఖాళీ స్థలం ఏర్పడితే-ఏ పీనుల కన్నా కొత్తగా భవనాలు కట్టే కార్యక్రమం కోసం కొంత తగ్గించవచ్చు! ప్రభుత్వపు ఖర్చు తగ్గుతుంది.

ఈ పైళ్ల ఏరివారచేయడం మీద ఒక లోక్ పుంది. అవసరమైన పైళ్ళేవో చూసి వాటిని "నాశనం" చేయించడమని ఒక అధికారిని నియమించిందట భారత ప్రభుత్వం. ఆ అధికారి శుద్ధంగా అన్నీ చూసి - కొన్ని వేల పైళ్ళను ప్రక్కకుంచాడట. తన రిటైర్మెంట్‌లో- "ఈ పైళ్ళన్నీ కొత్తగా అనవసరం. వీటిని నిర్దాక్షిణ్యంగా తగలబెట్టవచ్చు గాని ఎందుకయినా మంచిది, తగలబెట్టే



ముందు ప్రతి పైలుకు మూడేసి వకళ్ళు తీయవలసిందే!" అని సిఫార్సు చేశాడట.

ఇదీ నేటి మన భారతదేశం!

* * *

విద్యార్థులు రాళ్ళు రువ్వుతూ వీధులవెంట పూరేగడం— కాంగ్రెసు నాయకులు పొదువును గురించి శ్రీరంగనీతులు చెప్పడమంత హాస్యాస్పదమయిపోయింది.

మొన్న బొంబాయిలో ఒక అమ్మాయిల బడిలో అల్లరి రేగింది. ఏదో తప్పుచేసిందని ఒక విద్యార్థిని పెదవులకు ఆ బడి ప్రధానోపాధ్యాయిని బంకపట్టీ (అడ్‌హెసివ్ టేప్) అతికించిందట! "కోదండం" వేయించడం కన్న, చెవులు మెలేయడంకన్న, బెత్తం ప్రయోగించడంకన్న— పెదవులకు బంకపట్టీ అతికించడం! మంత కఠిన మైన శిక్షలా!!

అయినా, దీనిపై ఆ అమ్మాయి తల్లిదండ్రులు పైవారికి ఫిర్యాదుచేయడం, వార్తా సమావేశమయి ఒక నిర్ణయానికి వచ్చేలోగా విద్యార్థులు పమ్మె చేయడం, రాళ్ళుర్వడం, పోలీసులు రావడం, లాఠీఛార్జి చేయడం- అన్నీ చక చక సాగిపోయాయి.

చివరకు ఆ బడి ప్రధానోపాధ్యాయిని తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చిందట!—అంటే విద్యార్థులేమయినా చేయవచ్చు గాని ఉపాధ్యాయులు వారినేమీ అనకూడదన్న మాట.

అవును మరి-ఇదే మన ఈ నాటి భారత దేశం!

అక్టోబరు మూడవ తేదీన ఢిల్లీలో ఒక అందమైన, చరిత్రాత్మకమయిన పండుగ- "పూల్ వాలోంకి ఫెయిర్"- జరిగింది. ఇది ఢిల్లీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యాన జరిగింది.

ఈ పండుగకు తప్పకుండా రమ్మంటూ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులందరికీ ఆహ్వానాలను కార్పొరేషన్ వారు పంపారు. ఆ పండుగ. పోస్టులో పంపారు. పాసులు మందుగానేపంపారు కూడా.

కాని, ఆ పండుగనాటికి ఒక్క సభ్యునికయినా ఆహ్వానం అందలేదు! మరుసటిరోజు ఈ విషయం మేయర్ దృష్టికి తీసుకువస్తే ఆయన యథాలాపంగా - "అరే, అందరికీ ఆహ్వానాలు పోస్టులో పంపామే - ఎక్కడో వారిపేర్లు వుంటాయి" అన్నాడట.

ఇదండీ మన భారతదేశం ఈ నాడు!

* * *

అది కాన్పూరులో ఒక కాలేజి. దాని ప్రిన్సిపాల్ కృపాశంకరవర్మ. ఆయనకు 62 ఏళ్ళు.

ఆ కాలేజి విద్యార్థులు ఎందుకో ఒకందుకు సమ్మె చేస్తున్నారు. గుంపులు గుంపులుగా కాలేజీ చుట్టుముట్టి ఆందోళనలవలె అరుస్తూ చేటికి అంగిన దానిని వినురుతున్నారు. పోలీసులుకూడా రావలసినంత తీవ్రమయింది పరిస్థితి.

తన విద్యార్థులంటే వారయిన ఆ యువకులు తాను చెప్పిన మాటలు వినకపోతారా-అని శ్రీ వర్మ ఆశపడి పిల్చి ఆ విద్యార్థులను ప్రశాంతంగా ఇళ్ళకు వెళ్ళమని చెప్పాడట. కాని, ఆ కాలేజీకళాశాలా ఆ మాటలు వినిపించకపోయ మామూలు కార్యక్రమం సాగిందాట.

కొద్దిక్షణం నిశ్శబ్దానికి గుండెలో నొప్పి వచ్చింది.

పోలీసులు విద్యార్థులను చెదరగొట్టడానికి నిత్యపాశ్యయాయ ప్రయోగం మొదలుపెట్టారు.

అక్కడి కక్కడే నిస్సహాయతంగా కన్నుమూశారు.

వ్యక్తిగతమన్న గొప్పదనం అంటారే-ఇదేనేమో తుదకు ఇదేనండీ, ఇదే!!

విద్యాప్రయోజనానికు ప్రథమ స్థానం

కలకత్తా, అక్టోబర్ 10— పశ్చిమబెంగాల్ విద్యామంత్రి నిన్న ఒక పత్రికా ప్రకటన విస్తూ రాష్ట్రంలో విద్యా ప్రయోజనాలు దెబ్బతినడానికి వీలులేదని, అట్టిపరిస్థితులు దీనికి ప్రధాన ప్రాముఖ్యం ఇవ్వాలని అన్నారు.

రేపటి నుంచి ఉపాధ్యాయుల కాలేజీలకు వెళ్ళకుండా విద్యానిర్వహణలో మామూలు పరిస్థితులు పునరుద్ధరింపబడగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు ఉపాధ్యాయుల వేతనాలను అభివృద్ధి చేయాలనే నివాయాన్ని సానుభూతితో పరిశీలించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం అంతకంటే ఎక్కువ చేయలేక పోయిందంటే అందుకు కారణం వనరులు లేకపోవడమేగాని ఉపాధ్యాయులపట్ల సానుభూతి లేకపోవడం ఎంతమాత్రం కాదని ఆయన అన్నారు.

భద్రావలం, అక్టోబర్ 10— పశ్చిమ గోదావరి నుంచి ఒడ్డున గాంధీజీ స్మారకోన్నిని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వీరం సిద్ధారెడ్డి ఇటీవల ప్రతిష్ఠాపించారు.

ఈ ఉత్సవంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. పి. నర్సయ్య కూడా పాల్గొన్నారు.

రాజకీయ చలోక్తులపై ఉస్మానియా నిషేధ

మాస్కో, అక్టోబరు 10— సోవియెట్ రష్యాలో ఇక ఎవరైనా రాజకీయ చలోక్తులు ప్రయోగిస్తే, మూడు సంవత్సరాల పాటు జైలుకు పోవలసి వస్తుంది.

రష్యాలోని పత్రికలలో కమ్యూనిజాన్ని అవహేళన చేస్తూ వ్రాయడానికి వీలులేనందు వల్ల, సంభాషణలలో ప్రజలు తరచుగా కమ్యూనిజంపై చలోక్తులను ప్రయోగిస్తూ వుంటారు. అందుల్లో ఈ చలోక్తులను నిషేధిస్తూ ప్రభుత్వం ఇప్పుడు ఉత్తరువు చేసింది.

జనవాక్యం

ఓరియంటల్ కాలేజి పండితుల వేతనాలు

మన రాష్ట్రంలో సుమారు 26 ఓరియంటల్ కాలేజీలు వున్నాయి. ఇవి ఆయా ప్రాంతాలను బట్టి ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల గుర్తింపు పొందివనిస్తున్నాయి. వీటిలో తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ భాషలకు సంబంధించిన "విద్యాప్రవీణ", "తరోమణి", "భాషాప్రవీణ", "విద్వాన్" "వి. ఓ. ఎల్" మొదలైన పరీక్షలకు పాఠాలను బోధిస్తున్నారు. వీటిలో "తరోమణి", "విద్యాప్రవీణ" మొదలైన పరీక్షలు పాఠాలను బోధిస్తున్నారు. వీటిలో "తరోమణి", "విద్యాప్రవీణ" మొదలైన పరీక్షల్ని ఎం. ఎ. తో సమానంగా ఉటేవల ప్రభుత్వం గుర్తించింది. ఓరియంటల్ కళాశాలలో చదివి, ఈ పైటిల్స్ పొందినవారు రాష్ట్రంలో అవతరగతులుంచి యూనివర్సిటీ కాలేజీలలో ఎం. ఎ. లక్ష్యం వరకు ఆయా భాషలను బోధించడానికి అర్హులు. నేడు సెకండరీ స్కూల్సులోగల భాషా పండితులు కాలావధుకు వీరే. కళాశాలలో ఈ పైటిల్ హోల్డర్సు పనిచేయడం ఎం. ఎ. తో కలసి పనిచేస్తున్నారు.

ఈ పైటిల్స్ గలవారు హైస్కూళ్ళలో పనిచేసే వి. ఇది. ఎం. ఎ. తో సమానంగా రు. 180 నుంచి 250 స్కేలు, కళాశాలలో పనిచేసే రు. 200 - 500 వరకు స్కేలు తీసుకొంటున్నారు. అరవ తరగతికి బోధించే గ్రేడు-II పండితుని వేతనం సాధారణం రు. 100 - 150 గా వున్నది.

ఈ సందర్భంలో, అనేకంగా దేశానికి కావలసిన పండితులను తయారు చేస్తున్న ఓరియంటల్ కళాశాల పండితుల వేతనం మాత్రం నేటికి రు. 85- 175గానే వున్నది. అరకొర ధరలపెట్టి ఉద్యోగులందరికి మధ్య మధ్య పెంచుతూ వస్తున్న కొన్ని డి. ఎ., సి. ఎ. లు కూడా వీరికి అన్వయించడం లేదు. ఇటీవల మన రాష్ట్రంలో పండితులు తక్కువ కావడంచేత ఓరియంటల్ కళాశాలలో ఈ పైటిలు కోర్సును పనిచేసే విద్యార్థులకు నెలకు రు. 60 ల చొప్పున 5వ 6వ స్కాలర్‌షిప్పులను ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఇస్తున్నది. ఇది పంతొమ్మిదవగల విషయం, కాని ఇక్కడ వీరికి పాఠాలు బోధించే ఉపాధ్యాయుల వేతనం బహు తక్కువ అనే విషయం మాత్రం హృదయం పిండేదే.

దేశ భాషలనే యూనివర్సిటీ కాలేజీలలో నయితం బోధన జరుగవలెనని, రాష్ట్ర వ్యవహారంలో దేశభాషలనే జరుగవలెననే నినాదాలు కాస్తున్న ఈనాడు, దేశ భాషలను బోధించే పండితులు తక్కువగా వున్నారని గ్రహించి నెలకు రు. 60 ల స్కాలర్‌షిప్పును ఇచ్చి పండితులను తయారుచేసుకొనే ఈనాడు ముఖ్యంగా దేశ భాషా పండితులను తయారుచేస్తున్న ఓరియంటల్ కళాశాల పండితులు పొందుతున్న ఆర్థిక దుస్థితి గర్హనీయం. పండితులను ఇలా నిర్లక్ష్యం చేయడం భాషకే కాదు, రాష్ట్రానికే కళంకం కాదా?

దీనికి సంబంధించిన అధికారులు దయతో వెంటనే ఈ విషయంలో తగు శ్రద్ధ వహించి ఓరియంటల్ కళాశాల పండితులకు కళాశాలలో పతిత్తి దృష్టిలో వుంచుకొని న్యాయమైన వేతనాలను నిర్ణయించవలసినదిగా సవినయంగా వేడుకొంటున్నాను. అలాగే నేడు ఉద్యోగులందరు పొందుతున్న అలవెన్సులు డి.ఎ.సి.ఎ. లను వీరికి ఇప్పించి, ఉద్యోగులందరివలెనే పెన్షన్, తదితర సౌకర్యాలను కల్పించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

జి. వి. నరసింహం,
కార్యదర్శి, టీచర్స్ యూనియన్, వేద, సంస్కృత కళాశాల, మూలపేట, నెల్లూరు.

విజయవాడలో సాహిత్యగోష్ఠి

విజయవాడ, అక్టోబరు 10— ఇక్కడి ఆంధ్ర ప్రచారిణీ గ్రంథాలయం ఆవరణంలో మొన్న శ్రీ అడివి బాబు రచించిన "ఇంటిమనిషి" అనే నవలపై సభ చేయబడింది. ప్రారంభంలో శ్రీ పెద్దిబొట్ల సుబ్బరాయయ్య కవియిత్రిని పరిచయం చేశారు. సభాధ్యక్షులు శ్రీ సిద్ధన్న శ్రీ ఉమారాజేశ్వరరావు వందన సమర్పణంతో సభ ముగిసింది

"ఉత్తర వియత్నాంపై అమెరికా ముట్టడి జరిపే ప్రశ్న లేదు"

సైగాన్ రాగానే రక్షణ మంత్రి మెక్‌నమారా ప్రకటన

దక్షిణ వియత్నాంలో తాను యుద్ధకృషిని పరిశీలించనున్నట్టు పత్రికా గోష్ఠిలో వెల్లడి

సైగాన్, అక్టోబర్ 10—

దక్షిణ వియత్నాంలో అమెరికా యుద్ధకృషిని పరిశీలించేనిమిత్తం రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు.

అమెరికా రక్షణమంత్రి మెక్‌నమారా సైగాన్‌కు వచ్చేముందు థాయిలాండ్‌లో ఆగి, అక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఉత్తర వియత్నాంపై ముట్టడి జరిపే ప్రశ్న లేదన్నారు.

విస్తృత స్థాయిలో దక్షిణ ప్రాంత పరిస్థితిని తాను పరిశీలించగలనని, తనకు కామాగా అక్కడికి వెళ్ళాలనే తలంపు లేదనీ ఆయన అన్నారు.

శ్రీ మెక్‌నమారా ఒక ప్రత్యేక విమానంలో సైగాన్‌కు వచ్చారు. ఆయన వెంట ఒక జర్నలిస్టు మాట్లాడుతూ, హెలికాప్టర్ పైలట్ల సమస్య ఒక జర్నలిస్టు అన్నంత తీవ్రంగా లేదన్నారు. (హెలికాప్టర్ పైలట్లలో అధిక సంఖ్యాకులు తమ తరుపు పూర్తిగానే పైన్యం నుంచి వైదొలగి గోయుతున్నట్టు ఆ జర్నలిస్టు పేర్కొన్నాడు)

శ్రీ మెక్‌నమారా దక్షిణ వియత్నాంలో నాలుగురోజుల పుంటారు.

6077 అమెరికన్ సైనికుల మృతి

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 10— దక్షిణ వియత్నాంలోని క్యాంగ్ నామ్ రాష్ట్రం ఉత్తర భాగంలో కదలిన మూడు మిసాలలో జరిగిన సంమర్దనాలలో వియత్కాంగ్ గెరిల్లాలచే 6077 అమెరికన్ సైనికులు విహ్వకులైనట్టు నిన్న న్యూచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

వియత్కాంగ్ విమోచన వ్యతిరేకవంతులు ఉదహరిస్తూ, గెరిల్లాలు 1700 దక్షిణ వియత్నామీస్ "తోడుబొమ్మ" ప్రాయమైన సైనికులను వధించినట్టు, 288 సైనిక శకటాలను విధ్వంసం చేయడమో, నష్టపరచడమో జరిగినట్టు 100 విమానాలను కూల్చివేయడమో, నష్టపరచడమో జరిగినట్టు, అయిదు యుద్ధ నౌకలను ముంచివేసినట్టు ఆ సంస్థ తెలియజేసింది.

మూడు అమెరికా విమానాల కూల్చివేత

ఉత్తరవియత్నాంలో నిన్న మూడు అమెరికా విమానాలను కూల్చివేసినట్టు, వైమానికులలో పెక్కుమందిని బందీలుగా పట్టుకున్నట్టు న్యూ చైనా వార్తాసంస్థ వెల్లడించింది.

రెండు విమానాలను నామ్‌హా రాష్ట్రంలో, మరొకటి హో బిన్ రాష్ట్రంలో నడగొట్టబడినవని ఆ సంస్థ తెలియజేసింది.

రెండు కమ్యూనిస్టు మిగ్ ఫైటర్ల కూల్చివేత

సైగాన్, అక్టోబర్ 10 — తమ విమాన వాహక నౌక అవాలాంగాగల నౌకాదళంనుంచి నిన్న హానోయ్‌ను దక్షిణంగా రెండు కమ్యూనిస్టు మిగ్‌ఫైటర్లను కూల్చివేసినట్టు అమెరికన్లు తెలియజేశారు.

హానోయ్, హైఫాంగ్ ప్రాంతాలలోని కీలక స్థావరాలపై దాడులు జరిపినప్పుడు రెండు విమాన యుద్ధాలు జరిగాయని అమెరికన్ సైనిక ప్రతినిధి తెలిపారు.

ఉత్తరవియత్నాం శిక్షణ దళం మొన్న ఒక అమెరికన్ స్కయిరైడర్ విమానాన్ని కూల్చివేసినట్టు, పైలట్ జాడ తెలియనట్టు ఆయన చెప్పారు.

ఉత్తర వియత్నాంలో జరిగిన భయంకర బోంబాటాలలో 23 మిగ్ విమానాలను కూల్చివేసినట్టు అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పాయి. అమెరికా నాలుగు విమానాలను కోల్పోయిందని ఆయన అన్నారు.

యుద్ధం త్వరలోనే అంతం కాగలదని భావించరాదని దక్షిణ వియత్నాంలోని అమెరికన్ సైనికాధికారులు అదేలాగా వంపినట్టు తెలుస్తున్నది.

వియత్నాంలో మామూలుగా పని చేసే కాలం కంటే ఎక్కువ కాలం, బహుశా రెండేళ్ళపాటు పనిచేయవలసి వుంటుందని దాదాపు 8600 మంది అధికారులను హెచ్చరించినట్టు అమెరికా ఉన్నత సైనికాధికారి ఒకరు తెలిపారు.

"జర్మనీ ఏకీకరణకు జాన్సన్ తూట్లతయం"

ఫ్రాన్సులో ఎర్హార్డ్ వ్యాఖ్య

మ్యూనిచ్, అక్టోబర్ 10— ప్రాచ్య, పాశ్చాత్య జర్మనీల మధ్య సామరస్యాన్ని సాధించాలన్న ఆదుర్దాలో ప్రెసిడెంట్ లాండన్ జాన్సన్ తూర్పు, పశ్చిమ జర్మనీల విభేదాలు దేనికదుకున్నట్టు కనిపిస్తున్నదని పట్టిన జర్మనీ ఛాన్సలర్ ఎర్హార్డ్ విన్న ఇక్కడ పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ శుక్రవారంనాడు న్యూయార్క్‌లో ఒక ప్రసంగంలో మధ్య యూరోప్‌లో సాయుధ బలాలను తగ్గించాలని, కూర్పు యూరప్ దేశాలతో సామరస్యం అవసరమని పేర్కొన్నారు.

బ్లేసియాలోని క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీ సమావేశంలో శ్రీ ఎర్హార్డ్ ప్రసంగిస్తూ జర్మనీకి ఎలాంటి భయమూ లేనంత ప్రమాదం వున్నదో అదే ఆయుధాలతో దాటికి రక్షణ కల్పించవలసివున్నదని అన్నారు.

విదేశపర్యటనకు వెడుతున్న ఉపరాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు ఢిల్లీ పాలం విమానాశ్రయంలో వీడ్కోలు చెబుతున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ జి ఎన్. పాఠక్

మాన్ పర్వత శిఖరారోహణ ప్రయత్నం వైఫల్యం

కలకత్తా, అక్టోబర్ 10— హిమాలయాలలోని మాన్‌పర్వత్ జంటశిఖరాలను (22, 290 అడుగుల 22 214 అడుగులు) అధిరోహించడానికి జపాన్ దేశపు కలకత్తా పర్వతారోహక క్లబ్బుకు చెందిన బృందం తన ప్రయత్నాన్ని ప్రస్తుతానికి విరమించింది. బృందంలోని ఒక సభ్యుడు, నలుగురు షెర్పాలకు తీవ్రంగా గాయాలు తగిలి అస్వస్థులైన కారణంగా బృందం తన ప్రయత్నాన్ని వాయిదావేసుకున్నట్టు బృందం నాయకుడు శ్రీ సుశీల్ చౌధురి ఇక్కడకు వచ్చిన వర్తమానం ద్వారా తెలుస్తున్నది.

గాయాలతో అస్వస్థులైయున్న నలుగురు షెర్పాలను, బృందంలోని సభ్యుని అస్వస్థులను బృందంలోని ముగ్గురు సభ్యులు 21,700 అడుగుల ఎత్తువరకు సెప్టెంబరు 31వ తేదీన అధిరోహించగలిగారని, కాని వాతావరణం పరిగా లేనందున, మంచుతుఫాను వీస్తున్నందుకు అవతల 500 అడుగుల దిగువకల వేరొక శిఖరానికి దిగివేయవలసి వచ్చినట్టు ఆ వార్తలు తెలుపుతున్నవి.

వర్షకాలోహన బృందంలోని ఇతర సభ్యులు క్షేమంగానే వున్నారు. ప్రస్తుతం ఈ బృందం ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తరకాశికి తిరుగు ప్రయాణం సాగిస్తున్నది.

రెడ్‌గార్డుల దుశ్చర్యలు

ఇండియాలోని చైనీయుల ఖండన

కలకత్తా, అక్టోబర్ 10— చైనాలోని రెడ్‌గార్డుల ప్రాపకపు చర్యలను ఇండియాలోని చైనీయుల సంఘం ఖండించి, వారి దుశ్చర్యలను కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం అరికట్టేట్టుగా దానిపై వత్తిడి చేయవలసిందిగా చైనా ప్రజలను, ఇతర స్వేచ్ఛా రాజ్యాలను జిజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. పి

(మిగతా 8 వ కాలంలో)

మూంట్రియల్‌లో జరిగిన కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొని ఢిల్లీ తిరిగివచ్చిన ఆర్థిక మంత్రి శ్రీ సచీంద్ర చౌధురి (మధ్య వున్నవారు) ఆయనకు ఎడమ ప్రక్కన ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, కుడి ప్రక్క కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎ. సంగ్‌లను చూడవచ్చు

భూటాన్ భద్రత విషయమై హిందూమహాసభ ఆందోళన

దేశరక్షణకు అణ్వస్త్రాలు కావాలని హెచ్చరిక

ఇండోర్, అక్టోబర్ 10—

ఇటీవల భూటాన్‌పై చైనా జరిపిన దురాక్రమణ, పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయం పునరుద్ధరించడంవల్ల అఖిల భారత హిందూమహాసభ ఆందోళన వెలిబుచ్చింది.

గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న హిందూ మహాసభ సమావేశాల విశేషాలతో సమాప్తమయ్యాయి.

ఈ సమావేశంలో "విదేశదురాక్రమణ"పై ఆమోదించిన తీర్మానంలో విదేశ దురాక్రమణను ఎదుర్కొనడానికి ఇండియా అణ్వస్త్రాలను, తక్షణ అధునిక ఆయుధాలను సమకూరుచేయాలని అభ్యర్థించారు.

యుద్ధ బెదరింపులు సర్వత్ర సమర్థనీయం అనవసరమైతే మన పర్వతశ్రేణి ఉపయోగించి శత్రువు మీద మొట్ట దెబ్బతీసే విధంగా సర్వసన్నద్ధంగా ఉండడమేనని ఈ తీర్మానంలో వివరించబడింది. "అలీన విదేశం" కి ఒక తప్పుడు ఊహ మన పరిపాలకులను పెత్తనోవ పట్టించి క్రమేపి ఇండియాను తన స్నేహితులకు దూరం అయ్యేట్టు చేస్తున్నదని ఈ తీర్మానంలో వివరించబడింది.

దేశంలో ఉన్న పరిశ్రమల నేషనలైజేషన్ పథకాలు చేయడం, 18.25 సంవత్సరాల వయస్సుగల యువకులందరికీ ఆయుధాల ఉపయోగంలో శిక్షణ, పరిశ్రమలలో పనిచేసే దృఢకాయులైన హిందువులందరికీ గెరిల్లా యుద్ధరీతులలో శిక్షణ ఇవ్వడం, శిక్షణ పూర్తికాగానే వారికి ఏదైనా ఆయుధాలు కలిగించడం, ఇండోపాకిస్తాన్ సరిహద్దులలో 10 మైళ్ళ పొడవున భద్రత మండలాన్ని ఏర్పాటుచేయడం, ఇండియా చైనాల సర్వరంగ సరిహద్దు పొడవునా సిక్కిం, భూటాన్ సరిహద్దులతోపాటు రక్షణమంత్రిత్వశాఖ ప్రత్యేక జనమాయిషీగా సమర్థవంతమైన రక్షణచర్యలు తీసుకోవడం మొదలైనవన్నీ జరగాలని ఈ తీర్మానంలో కోరబడింది.

కయిరోలో పాకిస్తాన్‌కు చుక్కెదురు

కాశ్మీర్ సమస్యను లేవనెత్తడానికి విఫలయత్నం

కయిరో, అక్టోబర్ 10 — ఇక్కడజరుగుతున్న మూడవ "అంతర్జాతీయ ఇస్లామిక్ కాంగ్రెసులో కాశ్మీర్ సమస్యను ఒకమత సమస్యగా చేయాలని పాకిస్తాన్ చేసిన ప్రయత్నం నిన్న రాత్రి విఫలమైనదని ఏ. పి. ఐ. విలేకరి శ్రీ విల్‌ఫ్రెడ్ లాథరన్ వ్రాస్తున్నారు.

ఈ కాంగ్రెసుకు అధ్యక్షత వహించిన గ్రాండ్ షేక్ అల్ అజార్ మాట్లాడుతూ కేవలం మత సమస్యలను మాత్రమే చర్చించడానికి సమావేశంకబడినదనీ, కాశ్మీర్ సమస్యను లేవనెత్తడానికి పాకిస్తాన్ ప్రయత్నించడం తోసివేయబడుతుందనీ అన్నారు అయన కాశ్మీర్ సమస్యను చర్చించడానికి నిరాకరించి, సభను వాయిదా వేశాడు. మహాసభ అనంతరం వెడువడే ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావన లేకపోయినదనీ కూడా నిర్ణయించబడింది

(ప్రత్తి, వేరుశెనగ సాగుబడిని ప్రోత్సహించే దృష్టితో వ్యవసాయదారులకు 17 వేల బస్తాల ప్రత్తిని, మూడువేల టన్నుల గిప్సంను పట్టణాలకే పరిమితమైన ఒక పథకాన్ని మీరాపూర్ ప్రభుత్వం మంజూరు చేసినట్టు పాట్నా వార్త.

అసెంబ్లీకి వాణిజ్యవర్గాల ప్రతినిధులు

శ్రీ తిమ్మారెడ్డి సుముఖత

హైదరాబాద్, అక్టోబర్ 10 — ఇటీవలగడిచిన ఎన్నికలలో వాణిజ్యవర్గాల ప్రతినిధులుగా ఇద్దరిని అసెంబ్లీకి పంపించాలనికి అంగీకరించవలసినదిగా హైదరాబాద్, సికింద్రాబాద్ వర్తకుల సమస్యా ఆధ్యక్షులను పరిశీలించ గలమని శ్రీ పి. తిమ్మారెడ్డి యిచ్చిన హామీపట్ల హర్షం ప్రకటించారు.

ఈ తరపున అధ్యక్ష ప్రతి పక్షం అసెంబ్లీలో వుండాలని వాణిజ్య వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

సికిందరాబాద్ ప్రాంతంనుంచి శ్రీ కె. పుల్లయ్య, హైదరాబాద్ ప్రాంతంనుంచి శ్రీ కళ్ళ మూర్తినారాయణ అభ్యర్థిత్వాలు బలపరచాలని వాణిజ్య వర్గాలవారు తలిస్తున్నాయి.

(పై కాలం తరువాయి)

యూనిక ప్రసంగ చేస్తూ చైనా పరిస్థితి గల ప్రజలు ఈ రెడ్‌గార్డులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఇక పరిశే ప్రారంభించారని, కొన్ని చోట్ల వీరితో ప్రజలు తలపడడం కూడా జరిగిందని పేర్కొన్నారు.

తనకు వ్యతిరేకంగా వున్న వారందరిని తొలగించాలన్న వుద్దేశ్యంతోనే మావో రెడ్‌గార్డులను ఏర్పాటు చేశారని, అయితే పేరు పండుగల సంస్కృతీ పరిరక్షణగల చైనాను ఒక్క రాత్రిలో మార్చివేయడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. చైనా ప్రభుత్వాన్ని వారు మార్చివేస్తే, చైనా సంస్కృతిని మార్చడం ఎవరితరం కాదని ఆయన వ్యక్తంచేశారు. "రెడ్‌గార్డుల కార్యకలాపాలను చూస్తే, చైనా సరిగ్గా కమ్యూనిజం అంతం ప్రారంభమైనట్టు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

దక్షిణ విశ్వవిద్యాలయాల రాజకీయ శాస్త్రజ్ఞుల గోష్ఠి

మైసూరులో మూడురోజులపాటు నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, అక్టోబరు 10— మైసూరు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాలకు అనుబంధంగా బెంగళూరులోని యునైటెడ్ స్టేట్స్ సమాచార కేంద్రం సహకారంతో రాజకీయ శాస్త్ర సమస్యలను సమగ్రంగా చర్చించడానికి ఇటీవల గోష్ఠిని ఏర్పాటుచేశారు. దక్షిణ భారత విశ్వవిద్యాలయాలలో రాజకీయ శాస్త్రంలో పరిశోధనలు కొనసాగించిన విద్యావేత్తలు గోష్ఠికి ఆహ్వానించారు. మైసూరు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టరు శ్రీమాల గోష్ఠిని ప్రారంభించారు.

మూడురోజులపాటు జరిగిన ఈ గోష్ఠిలో మొదటి రోజున ఆంధ్ర ప్రముఖులు ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య అధ్యక్షత వహించారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ కె. కమలనాథన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీ సాంబశివరావు, శ్రీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

రాజకీయ శాస్త్ర పఠనం, శాస్త్రీయతలంలో భారతదేశంలో పఠనానికు ఎదుర్కొంటున్న సమస్యలను, రాసున్న జనరల్ ఎన్నికలను సందర్భించిన రాజకీయాలను గోష్ఠిలో సమగ్రంగా చర్చించారు.

మైసూరు విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర శాఖాధ్యక్షులు డాక్టరు కె. వి. పై. తోటన్న గోష్ఠిని సమర్థతతో నిర్వహించారు.

ఇలాంటి గోష్ఠులు ఎంతో ఉపయోగకరమని సభ్యులందరూ అభిప్రాయపడ్డారు.

గోష్ఠిలో అమెరికన్ ప్రొఫెసర్లు కూడా పాల్గొన్నారు.

వస్తు ప్రదర్శనం

ఇక్కడ కేంద్రప్రభుత్వం అధ్వర్యంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వంద సంవత్సరాల మైసూరు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా ఇష్టోత్సవాన్ని, వివిధ కళల, వస్తుప్రదర్శనను ఏర్పాటుచేశారు.

ప్రిన్సిపాల్ కుమారి ఎ. ఆర్. వర్తకాప్రతినిధులకు కాలేజీలో గల వివిధ కార్యక్రమాలు, కార్యకలాపాలను, విద్యార్థుల కళాశిక్షణ పరిశీలనను వివరించారు.

ఇక్కడ చదువుకొని విద్యార్థులు, విద్యార్థినులను మొదటి మూడేండ్లు నెలకు రు 15 స్కాలర్‌షిప్పులు, నాల్గవ ఏట పదిరూపాయలు ఇస్తారు. ఆంధ్ర మైసూరు, కేరళ, మద్రాసు రాష్ట్రాలకు చెందిన పి. యు. సి చదివిన విద్యార్థులకు ఇందులో ప్రవేశం లభిస్తుంది. తెలుగు కూడా రెండవ భాషగా బోధిస్తారు.

కవ్యాపిస్టు చైనాలో మహిళల దుస్థితి

టోక్యో, అక్టోబర్ 10 — కమ్యూనిస్టు చైనాలో మహిళల పరిస్థితి బాగా హీనంగా వున్నదని, వారిలో స్త్రీత్వం పూర్తిగా నశించిందనీ మావో జెడోంగ్ తరహా యదార్థమే తీర్చలేకపోతే, మరి దేన్ని ప్రేమించకూడదు, ఉత్పత్తిని పెంపొందించడమే వారి ఏకైక లక్ష్యం కావాలి.

ఇటీవల చైనాను సందర్శించి వస్తున్న ప్రయాణీకుడు వెలువరుచున్న అభిప్రాయం లివి. ఇప్పటి చైనీస్ మహిళల పరిస్థితి పెను కలవారిలో లేదు.

మగవారివలెదుస్తులు ధరించి, శిరోజాలు పొడవుగా కత్తిరించి వేయబడిన 35 లక్షల చైనీస్ మహిళలు నేడు పురుషులుంచి పోల్చుకోవడానికి వీలులేకుండా వున్నారు.

నేడు చైనీస్ మహిళలు తమ తర్కల పక్కనే పొలాలలోను, ఫ్యాక్టరీలలోను పనిచేస్తున్నారు.

వ్యవసాయపరిశ్రామికరంగాలలో మగవారితోపాటు వారు ఉత్పత్తి చేస్తున్నారు. స్టీమ్ రోలర్లను, బుల్ డోజర్లను నడుపుతున్నారు. మోటార్లను నడుపుతున్నారు. పైళ్ళపై వెళ్ళి బస్సును బస్సుగా చేస్తున్నారు.

ఆయిల్, పార్టమెంటులోను, ఇతర ప్రభుత్వ సంస్థలలోను కూడ వారికి ప్రాతినిధ్యం బాగానే వున్నది.

కాని, వీరిలో స్త్రీ సహజమైన లావణ్యం, సౌకుమార్యం మాయమైపోయాయి. వారు పురుషులతో సమానంగా, కొన్ని సందర్భాలలో వారికి మించి పని చేయాలి. ఇప్పుడు వారు లోగడ జరుపుకున్న వివాహాలను కట్టబడి వుండ వచ్చుగాక. తమ యిష్టం వచ్చినట్టు జీవిత భాగస్వామిని ఎన్నుకోవచ్చు. మొత్తం మీద వారిలో స్త్రీత్వం అనేది నన్నగిల్లినది.

(సి. టి. ఐ)

రంగూన్ సమీపంలో తిరుగుబాటుదార్ల దాడి

రంగూన్, అక్టోబర్ 10 — మాడుమంది గల ఒక వి.టోయింగ్ మరియు దాడి తిల్లా ఒక గ్రామంలోని పోలీసు స్టేషన్‌పై మొన్న గురువారంనాడు ఆకస్మికంగా దాడి చేసింది. అక్కడ ఒక ఉద్యోగి, కానిస్టేబిల్ మరణించారు. మరొక కానిస్టేబుల్ అదృశ్యమయ్యాడు. కానిస్టేబుల్ గాయపడ్డాడు.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదీన్నీ, మీ పరిమైనదర్శనము గురించిన్నీ మీరుతెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన ఖరు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీదువ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీ పరిమైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసివంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు *12* మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఎ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విదివిధిపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానివిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25న.పై.లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం.) దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిపక్షాన పైకము వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులోవ్రాయండి.

PT. DEVDUTT SHASTRI, Royal Astrologer (A. J.V.)
P. B. 86, JULLUNDUR CITY.

కేంద్రంలో, రాష్ట్రాలలో "జాతీయ ప్రభుత్వాల నిర్మాణం"

ప్రతిపక్షాల లక్ష్యం కావాలని ఒరిస్సా 'జనకాంగ్రెసు' నాయకుడు మహతాబ్ సూచన

కటక్, అక్టోబరు 10—

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ సమస్యల పరిష్కారానికి ఇటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రాలలోను జాతీయ ప్రభుత్వాలను స్థాపించాలనే దృష్టితో, ప్రతిపక్షాలు ఆలోచించాలని ఒరిస్సా "జనకాంగ్రెసు" నాయకుడు డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ నేడిక్కడ విజ్ఞప్తిచేశారు.

దేశంలో నేడు ప్రజాస్వామ్యాంతిత్వం, హింసా వాతావరణం పెచ్చుమీరి పోయాయని అధికారపార్టీ కొంత సహనాన్ని, సామరస్య ధోరణి ప్రదర్శించవలసియుంటే ఈ సమస్య కొంతవరకు పరిష్కరించబడి వుండేదనీ, కాని దురదృష్టవశాత్తు కాంగ్రెసు పార్టీలో అటువంటి పెద్దరికం లేనందున డాక్టర్ మహతాబ్ నేడిక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

కాంగ్రెసుపార్టీ దేశానికి ఇటువంటి నాయకత్వం ప్రసాదిస్తుందనే నూతన ఎక్కడా కనిపించడంలేదని, కాంగ్రెసు గడచిన కొన్ని కాంగ్రెసు పార్టీలో బాధ్యతారాహిత్య ధోరణి ప్రబలరువున్నదని డాక్టర్ మహతాబ్ అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థను చేపట్టిన మన దేశంలాంటి బహుళ దేశజాతీయ సమస్యల పరిష్కారానికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించుకోవటం ప్రజలలోని విభిన్నవర్గాల సహకారం అవసరమని ఆయన అన్నారు.

కాని కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షాలకు ఎటువంటి అవకాశాలివ్వకుండా బాధ్యతవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని చూస్తున్నదని ఆయన అన్నారు.

దేశంలోని ఇతర ప్రతిపక్షాలు కూడ ఈ విషయంలో కాంగ్రెసు మార్గాన్ని అనుసరించకుండా తోచిన ప్రతిపాదన విస్తరించి వాటి విశ్వాసాన్ని చూరగొనాలని డాక్టర్ మహతాబ్ హెచ్చరించారు. దేశ సమస్యలను ఏ ఒక్క పార్టీ, అది ఏదైనప్పటికీ పరిష్కరించలేదని ఆయన అన్నారు.

వరిస్థితులు క్లిష్టంగావున్నాయని చెప్పినందువల్ల ప్రయోజనమేమీలేదని ఆయన అన్నారు. ఆర్థిక సమస్యల పరిష్కారం కూడా దేశ ప్రయోజనాలకంటే పార్టీ ప్రయోజనాలు ప్రధానమని భావించే కాంగ్రెసు ధోరణిలో సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఇస్లాం సందేశం

విశ్వమానవ సౌభ్రాతృత్వమని

బ్యాంకాక్‌లో వైస్-ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్ వివరణ

బ్యాంకాక్, అక్టోబర్ 10— ముస్లిం దేశంలో వున్నా, ప్రజలందరివి సమీకరించి, వారిలో మంచితనాన్ని పాదించాలే తప్పితే అయిదారు కోట్ల ముస్లిములు ఇతర స్వాతంత్ర్యాన్ని అణచివేస్తున్నారని అన్నాడు. వంశపరంగా వ్యక్తిగతమైన ఎన్నడూ హక్కులను గురించే ప్రసంగించడం మంచిదికాదని ఆయన స్పష్టీకరించారు.

థాయిలాండ్‌లో 30 లక్షమంది ముస్లిములున్నారు. వారికి మతస్వాతంత్ర్యంవుంటే అంతకు పూర్వం శ్రీ జాకిర్‌హుస్సేన్ బ్యాంకాక్‌లోని కొన్నరక్షణీయ ప్రదేశాలను తిలకించారు.



కైకలూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

కృష్ణా జిల్లా కైకలూరు గ్రామ పంచాయతీలో యీ దిగువ పేర్కొనబడిన పనులు యుక్తమైనగాను రితిపద్ధతి కంట్రాక్టర్లచే తేది. 20.10.66 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు సీలువేయబడిన టెండర్లు పంచాయతీ కార్యాలయంలో ఈ దిగువ సంతకం చేసిన వారిచే తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 1/- చొప్పున చెల్లించి ఫారములు పొందవచ్చును. టెండరు వరతులు. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనివేళలు కాలమందు తెలుసుకొనవచ్చును.

క్ర. సం.	పని పేరు	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన డిపాజిట్
		రు.	రు.
1.	రైల్వే స్టేషనుండి కైకలూరు కాలవ వరకుగల రోడ్డును పట్టి వరచుట	3,100/-	155/-
2.	మెయిన్ రోడ్డునుండి వారిగుంటవరకు మసీదు దెగ్గర్నుంచి పట్టిరోడ్డు నిర్మించుట	1,300/-	65/-
3.	యామల రామన్నగారి ఇంటికి సీతయ్యగారి ఇంటివరకు రబ్బిను వరచుట.	850/-	43/-
4.	మార్కెటు పేరియాలో 3 పక్కా షెడ్లు నిర్మించుట	ఒక్కొక్కటి 3,500/-	175/-
5.	అపిసుముందు కాంపౌండు వాలు నిర్మించుట.	2,800/-	140/-
6.	దక్షిణ వల్లపు పిడిలో మజీదుగారి ఇంటి ముందు శ్యామలాంబ గుడివరకు గల మెటలు రోడ్డు రిపేరు చేయుట	4,800/-	240/-
7.	చిన్నకోడు కొత్తవైపు కల్వర్టు నిర్మించుట	4,700/-	235/-

[సం] N. వీరాంజనేయులు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

జమ్మూ, కాశ్మీరులో భారతీయ గస్తీ కేంద్రాలపై పాక్ సేనల కాల్పులు

న్యూఢిల్లీ అక్టోబర్ 10 —

జమ్మూ, కాశ్మీరులోని రణబీర్ సింగ్‌పురా ప్రాంతంలో సరిహద్దును గస్తీ కాస్తున్న భారతీయ పోలీసు గస్తీకేంద్రాలపై పాకిస్తానీ సేనలు గత శనివారంనాడు కాల్పులు జరిపినట్టు అధికార రీత్యా తెలియవచ్చింది.

అయితే భారతీయపోలీసు గస్తీ కేంద్రాల వారు తిరిగి కాల్పులు జరుపలేదు.

సమితి ప్రతినిధి ఒకరు ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలన జరుపగా, ఇండియా వైపున వున్న ఒక చెట్టుపై పాకిస్తానీ తుపాకిగుండ్ల గుర్తులు కానవచ్చాయి.

సమితి ప్రతినిధికి చెందిన జీపుపై సమితి చిహ్నాలు వున్నప్పటికీ, సమితి ప్రతినిధి తెల్ల ఇండా చేత ధరించి ఉన్నప్పటికి కూడా పాకిస్తానీ దళాలు ఆ ప్రతినిధిపై కూడా కాల్పులు జరిపాయి.

ఈ సంఘటన విషయమై విచారణ జరపడానికి ఆ రంగంలోని సైనిక ప్రధానాధికారులు సమావేశం రేపు జరుగనున్నది.

"ప్రతిపక్షాలు సమైక్యంగా వ్యవహరించాలి"

హైదరాబాదు సభలో శ్రీ తెన్నేటి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 10— ప్రతిపక్షం వచ్చి సమైక్యంగా వ్యవహరించిన పక్షంలో వచ్చే జనరల్ ఎన్నికల తర్వాత అసెంబ్లీలో కాంగ్రెసు మెజారిటి వగంకన్నా ఇంకా తగ్గగలదని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం నే డిక్కడ పేర్కొన్నారు.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతిపక్షాన్ని సమైక్యం కావాలని శ్రీ విశ్వనాథం అన్నారు.

సిద్ధాంతరీత్యా విభిన్నమైనప్పటికీ వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు ప్రాబల్యాన్ని తగ్గించడానికి ఇతర ప్రతిపక్షంతో ఎన్నికల పొత్తు కుదుర్చుకొనడానికి తాను అభిలషిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఇతర ప్రతిపక్షాల సిద్ధాంతాలకు సంబంధించిన విషయాల ప్రమేయానికి పోకుండా "20 సంవత్సరాల కాంగ్రెసు దుష్పరిపాలన" గురించి ప్రజలకు ప్రతిపక్షాలవారు బోధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మెజారిటి వర్గంవారిని గవర్నరు కోరడానికి వీలుగా ప్రతిపక్షాలకు సంబంధించి సమైక్య కార్యక్రమం అవసరమని అన్నారు. 1952 తరువాత పూర్వపు మద్రాసు రాష్ట్రంలో మెజారిటి వర్గంవారైన వివిధ ప్రతిపక్షాలు ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నరు ఆహ్వానించలేదని, ప్రతిపక్షాలు సమైక్యంగా వ్యవహరించక పోవడమే అందుకు కారణమని అన్నారు.

కాంగ్రెసు పార్టీకి మెజారిటి లేకపోయినప్పటికీ, పై కారణంగా రాజాజీకి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొనే అవకాశాన్ని గవర్నరు కల్పించారని అన్నారు.

గుంటూరులో శ్రీ హరిబాబు చిత్రకళా ప్రదర్శనం

గుంటూరు, అక్టోబరు 10— ఇక్కడి అమెరికా సాంస్కృతిక కేంద్రంలో ఇటీవల యువచిత్రకారుడు శ్రీ బట్టు హరిబాబు చిత్రకళా ప్రదర్శనం జరిగినది. కేంద్రం డైరెక్టరు శ్రీ పి. జనార్దనం అతిథులకు స్వాగతం పలికారు. ఇండో - అమెరికన్ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు శ్రీ మరీన్ ఐ. హుస్సేన్ అహ్మద్ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ హరిబాబు రచించిన 50 చిత్రాలను ఈ కేంద్రంలో మూడురోజులపాటు ప్రదర్శించారు. శ్రీ హరిబాబు మంగళగిరిలో త్వరలో ఆర్ట్‌గ్యాలరీని ఏర్పరచనున్నారు.

బొంబాయి వద్ద ప్రయాణీకులచే రైలు పెట్టె దగ్ధం

బొంబాయి, అక్టోబరు 10— విరార్‌కు వెళ్ళవలసిన ఒక ఎలక్ట్రిక్ ట్రయిన్ పస్తోకాను బోగిపీర్ సేయిన్ రోడ్డు స్టేషన్‌లో ఇద్దరు పూర్తిగులైన ప్రయాణికులు తగులబెట్టి వట్టు వల్ల పశ్చిమ రైల్వే నే దిక్కడ విడుదల చేసిన ప్రకటనను బట్టి తెలుస్తున్నది. ఈ ప్రయాణీకులు ముఖ్యంగా సీజన్ టిక్కెట్టు కొనుక్కొని ప్రయాణం చేసే వారని తెలుస్తున్నది.

ఇంతకుముందు ఈ లైనులో ఒక ట్రైన్‌ను రద్దుచేయడం, ఉన్నది ఆలస్యంగా నడవడంవల్ల కోపోద్రిక్తులై వారిని దిగారని తెలుస్తున్నది.

వత్రికా ప్రకటనను బట్టి విరార్ స్టేషన్‌లో సిగ్నల్ ఫెయిల్ అయిన కారణాన్ని పురస్కరించుకొని నేటి ఉదయం విరార్-చర్చి గేటు ఎలక్ట్రిక్ సర్వీస్ రైలు రద్దుచేయబడినదని రెండోది 18 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరినది తెలుస్తున్నది. ఇండి రద్దు అవడానికి గల కారణాలను లోపల్ స్పీకర్లద్వారా ప్రయాణీకులకు ముందుగా తెలియపరచి వట్టికి ఒస్సేయన్ రోడ్డు స్టేషన్‌లో స్లీపర్లు, వట్టాంకు అవరోధాలు కల్పించి ప్రయాణీకులు ఇందినిఅపుచేసినట్టు ఆ ప్రకటనలో వివరించారు.

తరువాత ఇందిని కొమ్మిది నిమిషాల అనంతరం సెగాన్‌వరకు పోనిచ్చి అక్కడ మళ్ళీ ఆపారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

తగినంతమంది పోలీసులను, రైల్వే భద్రతా దళాలను అక్కడకు పంపించడం జరిగిందని వారు తెలియజేశారు.

నేటి ఉదయం 10.10 నిమిషాలకు ఒక రైలు మార్గంలో అవరోధాలతోలాగింపబడ్డాయని, తరువాత ఒక గంటన్నరకు రెండో మార్గంలో కూడా అవరోధాలు కొనగింపబడినవని పశ్చిమ రైల్వే ప్రకటనలో తెలియజేయబడింది.

ఈ సంఘటనవలనను దూరపు ప్రయాణాల రైళ్ళకు ఆటంకం కలుగలేదని తెలియచేయబడింది.

విద్యార్థుల అల్లర్ల పట్ల చైనా మోజు

టోక్యో, అక్టోబర్ 9— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల పోరాటం "అద్భుతమైనది"గా పీకింగ్ అధికార పత్రిక పీపుల్స్‌డైలీ నేడు వ్యాఖ్యానించి పట్టు పవచైనావార్తాసంస్థ ప్రకటించినది.

ఈ సెలారంభంలో ఉత్తరప్రదేశ్‌లో ప్రారంభమైన ఉద్యమం "అపూర్వమైన స్థాయిలో" వున్నదని, అది క్రమంగా ఉత్తర భారతదేశమంతటి మధ్యదక్షిణ ప్రాంతాలకు వ్యాపిస్తున్నదని ఆ పత్రిక పేర్కొన్నది.

చైర్మన్ మావో త్సేతుంగ్ ఈ పందర్భంతో ఆ పత్రిక ప్రస్తావించినది. "సమాజంలో యువకులు అత్యంత శక్తివంతులు, ఉత్సాహవంతులు" అని మావో పేర్కొన్నారని, భారతీయ విద్యార్థులు కూడా ఇదే కోవకు చెందినవారని ఆ పత్రిక వివరించినది.

(యు. ఎన్. ఐ.)

విద్యార్థుల ఇబ్బందులపట్ల అధికారుల వైఖరి

శ్రీ దేశ్‌ముఖ్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 9— విద్యార్థుల పట్టం నియమాలను విధిగా పాటించాలని, అధికారులు కూడా విద్యార్థుల కోర్కెలను అత్యంత శ్రద్ధాసక్తులతో పరిశీలించాలని ఢిల్లీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ పి. డి. దేశ్‌ముఖ్ నేడు పేర్కొన్నారు.

విద్యార్థుల కోర్కెలను తగిన రీతిలో పరిశీలించడం జరగలేదని ఆయనఅన్నారు.

"విద్యార్థుల అల్లర్లు — దానికి కారణాలు-నివారణోపాయాలు" అన్న అంశంపై ఏర్పాటుచేయబడిన గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ శ్రీ దేశ్‌ముఖ్ పైవిధంగా అన్నారు. ఢిల్లీ పౌరసమితి ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది.

విద్యార్థి ప్రతినిధులు ఈ గోష్ఠిలో వెలిబుచ్చిన అభిప్రాయాలను వైస్ చాన్సలర్ సమావేశం ముందుంచగలనని శ్రీ దేశ్‌ముఖ్ చెప్పారు.

గోష్ఠిలో విద్యార్థి ప్రతినిధులు పేర్కొన్న అంశాలు పరిష్కరించడానికి సాధ్యంకాని రీతిలో లేవని శ్రీ దేశ్‌ముఖ్ పేర్కొన్నారు.

విద్యార్థుల ఆందోళనకు దారితీసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులను దీర్ఘకాలికంగా, వేధిస్తున్న సమస్యలపై ఒక నిర్ణయం గైకొనడానికి కాలపరిమితిని విధించాలని అన్నారు.

కోయంబత్తూరు సమీపంలో కిలపెలారి బోల్తా

అయిదుగురు స్త్రీల మృతి: మరి ముగ్గురికి గాయాలు

కోయంబత్తూరు, అక్టోబర్ 9— ఇక్కడకు 50 మైళ్ళ దూరంలో వున్న సత్యమంగళం ఎడవంలో కొండవాణిలో ప్రయాణం చేస్తున్న ఒక కలప లారీ బోల్తా పడిన పరితంగా అందులో ప్రయాణం చేస్తున్న పదిహేనులో ఆయిదుగురు స్త్రీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరి ముగ్గురు స్త్రీ కార్మికులకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

కలప దూలాలను వేసుకొని వెళుతున్న లారీపై ఈ స్త్రీలు కూర్చున్నారని, లారీ బోల్తా పడినందువలన వారికి దుర్మృతి సంభవించినదని తెలుస్తున్నది. అయితే లారీడ్రైవరుకు క్లీనరుకు మాత్రం ఎట్టి గాయాలు తగలలేదు.

విస్తృతంగాను, అతివేగంగాను లారీ నడిపినందుకు డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు.

ఇళంద్రన్, కిరణ్‌కుమార్, పరమేశం, డాక్టర్ కె. నాగన్న, కొరన్ ఓ; కయ్యూం శ్రీనివాసరెడ్డి, వుయ్యూరు : కాకాని వెంకటరత్నం, కొల్లిపర మారయ్య. గన్నవరం ; పల్లికాయల నాగిరెడ్డి, పెదపారుపూడి నీలాంజనయ్య, ఎన్. ఏ కటుబావు, లంకా కన్నయ్య, మైలవరం : పై. తిరుపతిరావు, పెద్దగ్ల వెంకటనుబ్బయ్య, బాపిరెడ్డి, జగ్గయ్యపేట; బండి తిరుపతయ్య, రేపాల బుచ్చిరామశ్రేష్ఠి నందిగామ: ఆదుసుమిల్లి సూర్యనారాయణ, మొక్కపాటి వెంకటేశ్వరరావు, కంకిపాడు: గుత్తా రామారావు, అక్కినేని బాచయ్యరావు, గుడివాడ : మునుగూరి కస్తూరి కే వి. కటారి సత్యనారాయణరావు, అడుసుమిల్లి విశ్వేశ్వరరావు, ముదినేపల్లి : దాప్పల హనుమంతరావు, శ్రీమతి కె. బలరామ కృష్ణకుమారి, కైకలూరు; కొణ రమణతం, కమ్మిలి అప్పారావు ఏ. కృష్ణారావు, మల్లేశ్వరం ; ఏ. సమితేశ్వరరావు. ఏ. బదరం ; వేణుగోపాలరావు. వి. ధర్మారావు ఆకుమర్రు ఏ. లక్ష్మణరావు. పట్టెడ రంగారావు ఏ. ఏ కృష్ణరావు, అవనిగడ్డ : పై. శ్రీరామప్రసాద్. మండలి వెంకటకృష్ణారావు. కపుమోడు : ఎం. రాజేశ్వరరావు. పోలేశ్వరరావు. గురజాల : వి. జమ్మయ్యదేవి, వి. వెంకట్రామారెడ్డి, కె. వెంకటేశ్వర్లు, కె. కోటిరెడ్డి, వి. వేమారెడ్డి, ఎన్. గురవారెడ్డి, కె. లక్ష్మయ్య, ఎమ్. బాపయ్య చౌదరి, జి. అదినారాయణ, చంద్రారెడ్డి.

బ్యాంకాక్ ఆసియన్ గేమ్స్‌కు ఇండియా బాస్కెట్‌బాల్ జట్టు

ఇద్దరు ఆంధ్ర క్రీడాకారులకు స్థానం లభ్యం

మద్రాసు, అక్టోబర్ 9 — బ్యాంకాక్ ఆసియన్ గేమ్స్‌లో పాల్గొనే ఇండియా జట్టుకు 18 మంది క్రీడాకారులను బాస్కెట్ బాల్ ఫెడరేషన్ సెలెక్షన్ కమిటీ నేడు ఎన్నిక చేసింది. ఇద్దరు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు కూడా ఈ జట్టులో స్థానం లభించింది.

ఎన్నిక చేయబడిన ఇండియా జట్టు:- స్వర్ణసింగ్, సర్దార్‌సింగ్, సురేంద్రకుమార్, కుషీరామ్, గురదయాల్ సింగ్ (పశ్చిమబెంగాల్), అబిద్‌అలీ, ఓం ప్రకాష్ (ఆంధ్రప్రదేశ్) పరమేశ్వరన్, అబ్బాస్ మోంటాసిర్, మునుస్వామి, మాథ్యూస్, అబ్దుల్‌ఖాన్ (రైల్వేస్) కె. రాజగోపాల్, కె. రమణాథ్ (మైసూరు). జగన్నాథన్ (మద్రాస్), ప్రేమ్‌సింగ్ (పంజాబు).

మధ్యప్రదేశ్‌లో విద్యార్థుల అల్లర్లు

శ్రీ మిశ్రాతో శ్రీ నందా సుదీర్ఘ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 — మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రాతో కేంద్ర హోంమంత్రి శ్రీ నందా విద్యార్థుల అల్లర్లకు సంబంధించి నే దిక్కడ రెండు గంటలు చర్చించారు.

శ్రీ నందా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం ముగిసిన తరువాత మధ్యప్రదేశ్ భవనానికి వచ్చి శ్రీ మిశ్రాతో చర్చలు జరిపారు.

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు టిక్కెట్లు

280 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల జాబితాకు కేంద్ర ఎలెక్షన్ కమిటీ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

మాల్దా లోకసభ నియోజకవర్గం నుంచి మహిళా అభ్యర్థిని నిపారసు చేయవలసిందిగా కాంగ్రెసు కేంద్రఎలెక్షన్ కమిటీ నేడు పశ్చిమ బెంగాల్ కమిటీకి సూచించినది. మిగిలిన అభ్యర్థుల జాబితాను ఆమోదించడం జరిగినది.

మాల్దా నియోజకవర్గం నుంచి ప్రస్తుతం శ్రీమతి రేణుకా రే సభ్యురాలుగా వున్నారు.

ఈ మార్పు మినహా మిగిలిన జాబితాను ఆమోదించారు. లోకసభ 39 స్థానాలకు, 280 అసెంబ్లీ స్థానాలకు పశ్చిమ బెంగాల్ ఎలెక్షన్ కమిటీ సూచించిన అభ్యర్థులను ఆమోదించారు.

లోకసభస్థానానికి మహిళా అభ్యర్థులను ఎంపిక నిపారసు చేయకపోవడం ధృష్ట్యా కేంద్ర ఎలెక్షన్ కమిటీ ఈ మార్పును సూచించినదట.

శ్రీమతి రేణుకా రే తిరిగి ఆ స్థానానికి పోటీచేయడం లేదు, అయినప్పటికి ఆమె ఏర్పాటుపై కేంద్ర సంఘం మార్పు చేసినది.

అసెంబ్లీ స్థానాలకు 15 మంది స్త్రీలకు కాంగ్రెసు టిక్కెట్లు లభించాయి.

లోకసభకు ముగ్గురు ముస్లిములను అభ్యర్థులుగా నిర్ణయించారు. అసెంబ్లీకి 34 మంది ముస్లిములకు కాంగ్రెసు అభ్యర్థిత్వాలు లభించాయి.

20 మంది ప్రస్తుత పార్లమెంటు సభ్యులలోను 15 మందికి తిరిగి టిక్కెట్లు వచ్చాయి. ముగ్గురు ఎం. ఎల్. ఎ. లు, ముగ్గురు ఎం. ఎల్. సి. లు లోకసభకు పోటీకి నిల్చుయించారు. మిగిలిన వారంతా కొత్తవారు.

113 మంది ప్రస్తుత ఎం. ఎల్. ఎ. లకు తిరిగి టిక్కెట్లు లభించింది.

161 మంది కొత్తవారికి అసెంబ్లీ టిక్కెట్లు లభించాయి. ప్రస్తుతం అసెంబ్లీలో 147 మంది కాంగ్రెసు సభ్యులు వున్నారు.

అతివాద కమ్యూనిస్టుల విచ్ఛిన్నకర చర్య

విద్యార్థుల అల్లర్లపై శ్రీమతి సుచేత ఆరోపణ

మెహదవల్ అక్టోబర్ 9 — విద్యార్థుల అలజడికి అతివాద కమ్యూనిస్టులు కారణమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేత కృపలానీ నేడు ఆరోపించారు.

దేశ సాంఘిక, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలనే అతివాద కమ్యూనిస్టులు ఎత్తుగడ, ఆందళన, గందరగోళం సృష్టించాలనే వ్యూహం విద్యార్థుల అల్లర్ల వెనుక ఆద్యంతంగా వున్నదని ఆమె అన్నారు.

ఎన్నికలద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకొనగలమని ఆశ నిరాశకావడంతో హింసాయుత చర్యలను రెచ్చగొడుతున్నారని ఆమె అన్నారు. ఆమె ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ పెద్దఎత్తున అరాచక చర్యలు జరగడం గురించి ప్రజలు యోచించాలని విజ్ఞప్తిచేశారు.

డెహ్రాడూన్‌లో విద్యాసంస్థల మూసివేత

శాంతిభద్రతల సంరక్షణకు మేజిస్ట్రేటు ఉత్తర్వు

డెహ్రాడూన్, అక్టోబరు 9 — డెహ్రాడూన్‌లోని విద్యాసంస్థ లన్నింటినీ వక్షంరోజుల పాటు మూసివేశారు. అయితే రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రం యథావిధిగా నడిచేస్తున్నాయి.

నగరంలో శాంతి భద్రతలను కాపాడడానికి తాసీ చర్యను గైకొనవలసివచ్చినట్టు జిల్లాపోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహేంద్రప్రసాద్ తెలియజేశారు.

డి. ఎ. వి కాలేజి హాస్టలును ఖాళీచేయమని దిగా విద్యార్థులకు మేజిస్ట్రేటు విన్నవించుకున్నారు.

విద్యార్థులు తమ ఇళ్ళకు వెళ్ళడానికి అవసరమైన వసతిని కూడా ప్రిన్సిపాల్ విద్యార్థులకు ముందుగా చేశారు.

పెక్కుమంది విద్యార్థి నాయకులపై అరెస్టు వారెంట్లు జారీ చేయడం జరిగిందని అయితే ఆ విద్యార్థి నాయకులు పరారీలో వున్నారని తెలియవచ్చింది.

కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా చేయాలట

కలకత్తా సభ అభ్యర్థన

కలకత్తా, అక్టోబర్ 9— పశ్చిమ బెంగాల్ అంతటా విద్యార్థుల మధ్య అశాంతిని ఆగిపెట్టి ప్రదర్శన నందర్భంగా ఏ ఇబ్బందులు జరగకుండా కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా యాలని కోరింది.

బంగ్లా కాంగ్రెసువారు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోవుండే హక్కును కోల్పోయినదని ఈసందర్భంలో ఆమోదించిన తీర్మానంలో తెలిపారు.

ప్రభుత్వంలో ప్రజలకు విశ్వాసం లేదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యాన్ని గురించి ఢిల్లీలో హోమ్ మంత్రి శ్రీ నందా ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ డి. ఎస్. కొఠారి (ఎడమ నుంచి రెండవవారు), శ్రీ సి. డి. దేశముఖ్ (మూడవవారు), మేజర్-జనరల్ వీరేంద్రసింగ్ (చివరివారు) లను చూడవచ్చు

శ్రీ రాజ్‌నారాయణ్ అరెస్టు

లక్నో, అక్టోబర్ 9— రామవన శస్త్ర సంఘటన సంయుక్త కార్యపరిణ సమితి కన్వీనరు, పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్ సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవక్ యాదవ్‌లను విన్న పాయంత్రం అరెస్టు చేసినట్టు బారాబంకి నుంచి ఇక్కడి రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయానికి అందిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

60 వేల మంది కార్మికులకు బోనస్ చెల్లింపుపై ఒప్పందం కుదిరినట్టు కోయంబత్తూరు వార్త.

మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు సమస్య

వర్కింగ్ కమిటీ నిర్ణయానికి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని హర్షం

న్యూఢిల్లీ అక్టోబరు 9 — మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు వివాదం పరిశీలనకు కమిషన్‌ను నియమించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించడంవల్ల బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పి. జి. పాటిల్ హర్షం ప్రకటించారు.

ఇండియాలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు అమలు జరిపిన సూత్రాల ప్రాతిపదికపై వివాదాన్ని పరిశీలించవలసినదిగా కోరడం జరిగినదని అందుచేత ఈ వివాదం రాజకీయ స్థాయి నుంచి న్యాయమూర్తి పరిష్కారానికి వెళ్లినదని ఆయన అన్నారు.

ఈ నిర్ణయం అందరిని సంతృప్తి పరచగలదని తాను ఆశిస్తున్నానని అన్నారు.

సరిహద్దుకమిషన్‌కు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ సరిహద్దు కమిషన్‌లో న్యాయమూర్తిని నియమించవచ్చునని తెలిపారు.

సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిని నియమించవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ప్రాతమిక సూత్రాలను ఈ సంఘం పరిశీలించగలదని ఆయన అన్నారు.

ప్రతిపక్షాలు మాత్రం సరిహద్దు వివాదంపై ఆందోళనకార్యక్రమాన్ని కొనసాగించవచ్చునని ఆయన అభిప్రాయం ప్రకటించారు.

అఖిల భారత ఆంగ్లో-ఇండియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ అక్టోబర్ తొమ్మిదవ తేదీన మాట్లాడుతూ దేశ సంస్కృతి పునరుజ్జీవనానికి మరింత ఉత్సాహంతో కృషిచేయాలని ఆంగ్లో-ఇండియన్‌లకు విజ్ఞప్తిచేసినట్టు మద్రాసు వార్త.

ఆహారం కల్తీ నిరోధక చట్టం అమలులో ఇబ్బందులు

పరిశీలనకు అధికారుల సమావేశం ఏర్పాటు చేయగలనని వర్తకులకు ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 9—

ఆహారం కల్తీ నిరోధక చట్టం అమలు జరిపే తీరు విషయంలో వర్తకుల ఫిర్యాదులను, ఇబ్బందులను పరిశీలించడానికి అందుకు సంబంధించిన అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర కిరాణా వర్తకుల సంఘం ప్రతినిధి వర్గానికి హామీ నిచ్చినట్టు తెలుస్తున్నది.

వాణిజ్య ప్రతినిధులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించగలరని తెలియవచ్చింది.

ముఖ్యమంత్రిని కలుసుకున్న ప్రతినిధి వర్గంలో కన్వీనరు శ్రీ కె. రోశయ్య, శ్రీయుతులు తన్వా శ్రీరాములు, పుప్పాల వెంకటేశ్వరరావు, కొణజేటి వెంకటేశ్వరరావు, మద్ది రంగనాథరాయి, బియ్యం పెద్దయ్య, పేర్ల వెంకటనారాయణ, సత్యనారాయణ ప్రభృతులున్నారు.

వర్తకులు ఎదుర్కొంటున్న పెక్కు సమస్యలను గురించి శ్రీ రోశయ్య ముఖ్యమంత్రికి వివరించారు.

ఇతర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకున్న రంగు చేసిన పప్పును అమ్ముకున్నందుకు ఆహారకల్తీ నిరోధక చట్టం క్రింద వర్తకులను శిక్షించడం జరుగుతున్నదని వర్తక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి తెలియచేసింది.

తక్కువ నూనె పదార్థాన్ని కలిగివుండే అంశాలు, తక్కువశాతం ఉప్పుడం వుండే పప్పును అమ్ముకున్నందుకు వర్తకులను శిక్షిస్తున్నారని, వాస్తవంగా ఇటువంటి రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకొనడం జరుగుతున్నదని అందువల్ల కల్తీకో ఎట్టి సంబంధంలేని వర్తకులను శిక్షించడం తగదని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

కల్తీ ఎక్కడ జరుగుతున్నదో పరిశీలించి తగు చర్యలను గైకొనడానికి అధికారులను ఆదేశించాలని ముఖ్యమంత్రికి వర్తకులు విజ్ఞప్తి చేశారు.

ధరల పట్టిక ప్రదర్శించడం లేదన్న చిన్న చిన్న కారణాలపై జరుగుతున్న అరెస్టు చేయడం సబబైన పనికాదని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాసేపటి తరువాత శ్రీ టి. శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ ప్రస్తుత విద్యాపరిస్థితిని ఇటీవల విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులను కఠినంగా విమర్శించారు.

కొంత శ్రీ కె. ఎం. లింగం పనులకు స్వాగతం చెప్పారు.

జిల్లా ఎస్. టి. ఓ. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. దక్షిణామూర్తి సంఘ సమర్పణ చేశారు.

ప్రభుత్వోద్యోగుల నిరసన ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబర్ 9— పట్టణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, కార్మికులు సమన్వయ సమితి ఆధ్వర్యాన నేడు సాయంత్రం గాంధిపార్కులో బహిరంగ సభ జరిగినది. శ్రీ టి. వి. కొండయ్య సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. శ్రీరాములు ఈ సభలో ప్రసంగిస్తూ, ఆహార సమస్య, అధిక ధరల సమస్యలను గురించి ప్రస్తావించారు. వారి ఎదుటలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని అయన తీవ్రంగా విమర్శించారు. ధరల పెరుగుదల దృష్ట్యా ఉద్యోగులకు నూటికి 25 వంతుల బోనస్సు లేదా పెంచాలని విజ్ఞప్తి చేశారు. తమ 21 కనీస కోర్కెల సాధనకు ఆందోళన చేయగలమని శ్రీ శ్రీరాములు తెలియజేశారు.

ప్రభుత్వం తమకనిపిన కోర్కెలను అంగీకరించి, సమస్యలను పరిష్కరించనిపక్షంలో నవంబరు నెలలో ఉద్యోగులు, కార్మికులు కలసి దాదాపు 90 లక్షలమంది సార్వత్రిక నిరసన ప్రదర్శన చేయబోతున్నట్టు ఆయన చెప్పారు.

కార్యవర్గసభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ ప్రస్తుత విద్యావిధానాన్ని ఇటీవల విద్యార్థులపై పోలీసులు జరిపిన కాల్పులను కఠినంగా విమర్శించారు.

కొంత శ్రీ కె. ఎం. లింగం పనులకు స్వాగతం చెప్పారు.

జిల్లా ఎస్. టి. ఓ. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. దక్షిణామూర్తి సంఘ సమర్పణ చేశారు.

ఖమ్మంలో 11 మంది ఉపాధ్యాయుల సస్పెన్షన్

ఖమ్మం, అక్టోబర్ 9 — పాఠశాలలో విద్యార్థినులపై అత్యాచారం చేశారనే ఆరోపణపై 11 మంది ఉపాధ్యాయులు సస్పెండ్ చేశారు. జిల్లా విద్యాధికారి ఈ విషయం వెల్లడించారు.

జాతీయ పతాకాన్ని అగౌరవ పరచినందుకు ఇద్దరికి ఆరు మాసాల కఠిన శిక్ష విధించినట్టు సాగర్‌కోయిల్ వార్త.

ప్రధాని బెంగాల్ పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 9 — ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పశ్చిమ బెంగాల్‌లో నాలుగురోజుల పర్యటనకు రేపు బయలుదేరి వెళతారు.

ఆమె తిరిగి ఢిల్లీకి 14 న తేదీకి వస్తారు.

పి.సి.సి.కి దరఖాస్తులు

(1 వ పేజీ తరువాయి)

విస్తారంగా వుంది, తగు సమయం వచ్చినప్పుడు కేంద్రంలో వుండడమా, రాష్ట్రం రంగానికి తిరిగి రావడమో నిర్ణయించుకోగలరని కూడా వారు తమ అభిప్రాయపడుతున్నారు.

నేడు దరఖాస్తు చేసిన వారిలో ఇరవయి మంది : శ్రీ పెమ్మరాజు వెంకటరావు- విశాఖపట్నం లేదా బొబ్బిలి నుంచి లోకసభ సీటు, శ్రీ కె. ప్రభాకర రెడ్డి-మదనపల్లి అసెంబ్లీ సీటు,

శ్రీ ఎస్. చెన్నారెడ్డి-కాందూరు, శ్రీ ఇ. గోపాలరెడ్డి - ఇబ్రహీంపట్నం; శ్రీ ఆర్. శంకరరావు - బైరాబాద్ ఈ నియోజకవర్గం నుంచి విన్నకవాణాంత్రి శ్రీ వి. గురుమూర్తి దరఖాస్తు చేశారు.

అర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి పటిగి అసెంబ్లీ సీటుకు దరఖాస్తు చేశారు.

గురజాల నుంచి 15 దరఖాస్తులు

గుంటూరు జిల్లాలోని గురజాల నియోజకవర్గం నుంచి 15 దరఖాస్తులు వచ్చాయి. ఇన్ని దరఖాస్తులు ఏ ఇతర నియోజకవర్గం నుంచి రాలేదు.

లోకసభ సీట్లు

వల్లోంద : శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, శ్రీ కె. వెంకట్రామారావు, శ్రీ లక్ష్మీనరసయ్య, మ్యాడిగూడెం : శ్రీ జి. అంజనీ రెడ్డి శ్రీ ఎస్. రెడ్డి: భద్రాచలం: శ్రీ గాలెటి వెంకటేశ్వర్లు: రాజమండ్రి: శ్రీ ఎస్. బి. ఏ. బి. కె. సత్యనారాయణరావు, శ్రీ ఎస్. వి. రెడ్డి,

కాకినాడ : భవన్నారావు, పి. ప్రసాదరావు, ఎమ్. తిరుమలరావు, మహబూబ్‌నగర్ : కె. రాజేశ్వరరావు, వి. హనుమంతరావు. నాగర్

"పరిసాగులో అధికోత్పత్తికి తైచుంగ్ నేటివ్-1 వంగడాన్ని మించింది లేదు"

"సరైన పద్ధతులలో ప్రస్తుతం దాన్ని వాడాలి; శాస్త్రీయ పరిశోధనలద్వారా దానిలోగల లోపాలను సవరించుకోవాలి"

రాజేంద్రనగర్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 10— దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట ఆహార సమస్యా పరిష్కారానికి మనం వ్యవసాయోత్పత్తులను ద్విగుణీకృతం చేయాలని, ఎక్కువ రాబడిని విచ్చే విత్తనాలుగా తైచుంగ్ నేటివ్-1 ను ఉపయోగించవలసుంటుంది. ప్రస్తుత పరిస్థితులలో కేరళ గత్యంతరం లేదని రాజేంద్రనగర్ విత్తనాల పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ గోవిందరావు చిన్న ఇక్కడ పత్రికా జీంచారు.

దీనిని ఎలా వుంటుందో, అలా నే తైచుంగ్ నేటివ్-1 వంగడాలలో కూడా కొన్ని లోపాలు లేకపోలేదని ఆయన అన్నారు.

ఈ లోపాలను తొలగించేందుకు జరుగుతున్న పరిశోధనలను, తైచుంగ్ నేటివ్-1లో కొన్నిచోటల విత్తనాలను కృత్రిమ పరాగీకరణం చేయించి; మరొక మేలిరకపు విత్తనాలను కలుగొనేందుకు జరగుతున్న తీవ్ర పరిశోధనలను ఆయన వివరించారు.

కొంత జాగ్రత్త తీసుకొనడం ద్వారా సక్రమమైన పద్ధతులలో పండించడం ద్వారా "తైచుంగ్ నేటివ్-1"లో వున్న లోపాలను కూడా ఎదుర్కొనవచ్చునని ఆయన తెలియజేశారు.

విదేశ రాష్ట్రాలలో "తైచుంగ్ నేటివ్-1" పైరును చూసేందుకు పర్యటన జరుపుతున్న దేశంలోని అనేక ప్రముఖ దినపత్రికల, వార్తా సంస్థల ప్రతినిధులకు ఈ రోజు డాక్టర్ గోవిందరావు రాజేంద్రనగర్ ని పరిశోధన ప్రయోగాత్మక క్షేత్రాలను చూపించారు.

ఢిల్లీనుంచి విన్న ఉదయమే ఇక్కడికి చేరిన బృందం ఇతర రాష్ట్రాలలో పర్యటనకు పూర్వం ఆంధ్రప్రదేశ్‌లో అయిదురోజుల పాటు పర్యటించవచ్చునది. నాగార్జునసాగర్ నల్లగొండ, కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో వున్న క్షేత్రాలను కూడా వీరు సందర్శించనున్నారు

తమ పర్యటనలో కృత్రిమ పరాగీకరణ విత్తనాలను ఉత్పత్తి చేయడం గురించి కూడా వీరు తెలుసుకొనగలరు.

6, 7 తరగతులకు హిందీ పాఠ్యాంశాలు

తగ్గింపుకు తూర్పు గోదావరి పండిత పరిషత్తు విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 10— అయిదవ తరగతులకు హిందీ పాఠ్యగ్రంథాలు కఠినంగా వున్నవని, వాటిని మార్చిందవలసినవని, ఈ సంవత్సరానికి కొన్ని పాఠ్యాంశాలను తగ్గించవలసిన కోరుతూ మొన్న జిల్లా పరిషత్తు కార్యాలయంలో సమావేశమైన తూర్పు గోదావరి జిల్లా హిందీ పండితోపాధ్యాయ పరిషత్తు వారు తీర్మానించారు.

సమావేశంలో మరికొన్ని తీర్మానాలను ఆమోదించిన విషయ, తమ సమస్యలను అధికారులకు విన్నవించడానికై శ్రీ యు తు ల పెద్దిబట్ల పరమేశ్వరమూర్తి, వ ము దూరి వెంకట సీతారామమూర్తి తలాటం సత్యనారాయణమూర్తి, పడాల రామచంద్రరెడ్డి, ఏ సత్యనారాయణ, నండూరి సుబ్బారావు సత్యాగ్రహ పోరాటవర్గాన్ని ఏర్పరచారు.

తమ సంఘానికి సహాయ కార్యదర్శులుగా శ్రీ తలాటం సత్యనారాయణ, పడాల రామచంద్రరెడ్డిని ఎన్నుకొన్నారు

ప్రతి జిల్లాలోను సమావేశం ఏర్పరచి రాష్ట్ర స్థాయిలో పరిషత్తు ఏర్పాటుకు కృషి చేయవలసినదిగా సమావేశం విజ్ఞప్తి చేసినది.

బందరులో మలేరియా వ్యాప్తికి కారణం

మురికిగుంటలేనని ప్రభుత్వానికి నివేదిక

మచిలీపట్నం, అక్టోబర్ 10— మచిలీపట్నం మునిసిపాలిటీకి పక్కా డ్రైనేజీ వసతి లేకపోవడంచే దోమలవల్ల మలేరియా వ్యాధి ప్రబలుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన 1964-65వ సంవత్సరం పరిపాలన సమీక్ష నివేదికలో ప్రకటించింది. పట్నం ముఖ్య ప్రాంతాలలో పక్కా డ్రైనేజీ నిర్మించడానికి వర్షాలు తీసుకొనవలె.

మచిలీపట్నం పురపాలక సంఘపు ఇటీవల ప్రత్యేక అధికారి శ్రీ రమణ, ఏ. సత్యపాలరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఈ సమస్యను పరిశీలించినది.

ఎత్తయిన ప్రదేశాలకు నీళ్ళు సప్లయి చేయడానికి పెద్ద సంప్ గ్ కేంద్రాన్ని నిర్మించడానికి చర్య తీసుకోవాలని నీటి సప్లయిని గురించి సమీక్షతో ప్రకటించారు.

పట్నంలో 10,067 ఇండ్లకుగాను 6,242 ఇండ్లకు మరుగుదొడ్డి సౌకర్యాలున్నవని కడచిన సంవత్సరం నివేదికలో పేర్కొన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ప్రభుత్వం తాత్కాలం పట్ల బందరు సభ నిరసన

బందరు, అక్టోబరు 10— స్థానికంగా వున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వోద్యోగులు, బ్యాంకులు, ఎల్. ఐ. సి. స్థానిక సంస్థలు, తదితర ప్రయివేటు సంస్థల సిబ్బంది సుమారు మూడు వేలమంది మొన్న అధిక ధరలు తగ్గించవలెనని నినాదాలు చేస్తూ పురవీధులలో ప్రదర్శనతో ఊరేగింపు జరిపారు.

25 న ఘంటసాల ఏర్పాటైన కార్యనిర్వాహక సంఘం ఆధ్వర్యాన స్థానిక పురమందిరంలో బహిరంగ సభ జరిగినది. శ్రీ జి. వి. సుబ్బారాయశాస్త్రి అధ్యక్షత వహించారు.

ఉద్యోగులు ఇబ్బందులను, ప్రభుత్వం వైఖరిని, ధరల పెరుగుదలను వివరిస్తూ శ్రీయుతులు డాక్టరు కుప్పా వెంకట్రామశాస్త్రి, డాక్టరు మోదర్ల అనంత పద్మనాభరావు, మోపుమూడి శ్రీహరిరావు, వి. వి. ఎస్ సోమయాజులు, వి.డి.వి.నాగేశ్వరరావు వి. ఎం. రామశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వివిధ వర్గాలకు చెందిన కార్మికులు, ఉద్యోగుల జీవనస్థితి, కుటుంబ పట్ట అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను గర్హిస్తూ 20 కోర్కెలతో కూడిన తీర్మానాన్ని ఆమోదిస్తూ తీర్మానించారు. తమ కనీస కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చకుంటే త్వరలోనే పరిపాలనలో పాల్గొనే ప్రయత్నం చేయగలమని ప్రభుత్వానికి హెచ్చరిస్తూ మరొక తీర్మానం చేశారు.

ఎన్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. సోమయాజులు వందన సమర్పణం చేశారు.

పంటల అభివృద్ధికై సహకార సంఘాల ద్వారా ఎరువులు

ప్రభుత్వం సప్లయి చేయాలని శ్రీ నటరాజన్ సూచన

కర్నూలు, అక్టోబర్ 10— ప్రతి పంట, అధిక రాబడినిచ్చే ఆహార ధాన్యాలు పంటలు రుస్వాములు మాత్రమే పండించి లాభాలు పొందగలుగుతున్నారని కలెక్టరు శ్రీ నటరాజన్ అన్నారు.

భారతీయ వ్రత్తి మిల్లులసంస్థ బొంబాయి శాఖ ఆధ్వర్యాన ఎమ్మిగనూరులో జరిగిన ప్రత్తి రైతుల పొలం దినోత్సవం సభకు శ్రీ నటరాజన్ అధ్యక్షత వహించారు. ప్రత్తి పంట, అధిక లాభకరంగల ఆహార పంటల సాగు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడినంతగా కావాలని చెప్పారు.

మూడు మిల్లుల సంస్థ ఉత్పత్తిని అధికం చేసి సామాన్య మార్కెటు వస్త్రాలు అందుబాటులో వుండేటట్లుగా చేయాలని శ్రీ నటరాజన్ అన్నారు. కర్నూలు జిల్లాలో నాణ్యమైన ప్రత్తి పండిస్తున్నారని లెక్కల ప్రకారం తేలినదని ఆయన అన్నారు. తుంగభద్ర దిగువ కాలువను ప్రతి సంవత్సరం డిసెంబరులో అమలుపరిస్తారని కలెక్టరు శ్రీ నటరాజన్ అన్నారు. ఇకపరి మొక్క జొన్నలో కాలుక నీళ్ళు పారుదల అవసరం లేదని ఆయన అన్నారు. ఎరువులు వేయడం, పురుగుమందులను ప్రభుత్వం సరఫరా చేయవలసిన అవసరం గురించి ఎమ్మిగనూరు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని ఆధునికీకరించడం కూడా జరగలేదని ఆయన తెలిపారు.

గతంలో రెండుసార్లు అనగా 1971 శ్రీమతి శాంతాబాయి ఎన్నుకొన్న స్థానిక ప్రజలు మూడవసారి కూడా ఎమ్మెల్యేగా వారికి ఉత్సాహంతులై వున్నారని ఆయన ఉద్ఘాటించారు.

మత్స్య పారిశ్రామిక అభివృద్ధి పథకం

దివిసీమలో నవంబరు నాటికి ప్రారంభం: అధికారి వెల్లడి

విజయవాడ, అక్టోబరు 10— దివిసీమ మత్స్య పరిశ్రమ అభివృద్ధికి రు. 48 లక్షల అప్పుతో రూపొందించిన మాస్టరు ప్లానును వచ్చేనవంబరులో ప్రారంభించగలమని ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమ శాఖ డైరెక్టరు శ్రీ ఎ. రామమోహనరావు ఏడవ తేదీన ఇక్కడ తెలియచేశారు.

చేపలు ఎక్కువ సీజన్ పట్టేస్తున్నప్పుడు, ప్రణాళికను వెంటనే అమలుపరచడానికి పర్యటనలు నైరుతుల లేవని కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు డైరెక్టరును కోరారు.

కృష్ణా తీర ప్రణాళికను అమలుపరచడానికి తీసుకొనవలసిన ప్రతిపాదనలు పర్యటనలు గురించి డైరెక్టరు ఇక్కడ చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పరిశోధనల కేంద్ర సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వెంకట నారాయణ త్వరలో దివిసీమలో పర్యటించి ఏర్పాట్లు కావిస్తారని తెలుస్తున్నది.

గన్నవరంలో శ్రీ కాకానికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తరిగొప్పుల, అక్టోబరు 10— గన్నవరంలో నేడు శ్రీ కాకాని వెంకటరత్నానికి ఘనమైన సన్మానం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక సినిమా హాలులో శ్రీ వెలివెల శీతారామయ్య అధ్యక్షతన సభ జరిగినది. స్థానిక సర్పంచ్ స్వాగతం చెప్పారు. గన్నవరం వియోజక వర్గ కాంగ్రెసు కార్యకర్తలు, వోల్స్, కిరాణా వర్తకులు ప్రజాపీఠం తరపున శ్రీ కాకానికి సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీయుతులు అక్కినేని భాస్కరరావు, కలపాల సూర్యప్రకాశరావు, నండూరి సీతాపతి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తరపున వ్యక్తిగా అందరు కార్యకర్తలు కృషిచేయవలెనని 11వ స్థానానికి తాను ఎన్నికైనట్లుగా శ్రీ కాకాని తెలుపు ప్రసంగంలో పేర్కొన్నారు. గ్రామ గ్రామాన అందరు పడుంకట్టి ఎలక్షన్లు కృష్ణాజిల్లాలో సీట్లన్నీ కాంగ్రెసుకే వస్తాయి అని ఆయన ఉద్ఘాటించారు.

తొలుత సుమారు వందలకొద్ది ఎడ్లతో శ్రీ కాకాని వెంకటరత్నాన్ని పురవీధులలో వూరేగించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వచ్చి వేలాది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

చల్లపల్లిలో కస్తూర్బా మెమోరియల్

ఇసుమంత్రి పిల్లలకు విజ్ఞప్తి

మచిలీపట్నం, అక్టోబరు 10— కస్తూర్బా మెమోరియల్ ఇసుమంత్రి పిల్లలకు చల్లపల్లి, లక్ష్మీపురం, చల్లపల్లి గ్రామ వాసులు పట్టుత్వానికి మొన్న మెమోరాండం సమర్పించారు. 26 సంవత్సరాల క్రితమే వీరు 56 వేల రూపాయలను విరాళాల ద్వారా సేకరించారు.

ఈ విరాళాలు సేకరించినప్పుడు ప్రజలు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబడనందుకు గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

కొన్ని చోట్ల లారీ రవాణాపై ఆంక్షలు

—తొలగింపు విషయంలో మంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, అక్టోబరు 10—

లారీల రాకపోకలలో కొన్ని రోడ్లపై గల ఆంక్షలను తొలగించగలమని మొన్న ఇక్కడ రాష్ట్ర మంత్రి శ్రీ టి. వి. రాఘవులు హామీ ఇచ్చారు.

స్థానిక గూడ్సుబండి పత్రంలో నల్లమల గోదావరిజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగినది. కాసవ సత్యనారాయణ శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు.

లారీ యజమానులకు పురపాలక శ్రీ చెన్నూ సాహెబ్ తమ సాధక బాధకాలను మంత్రికి వివరించారు. విజయవాడ, భీమవరంలారీయజమానుల సంఘాలవారు విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు.

మంత్రి శ్రీ టి.వి. రాఘవులు మాట్లాడుతూ లారీ యజమానులకొరకు ఇక్కట్లు వున్నమాట నిజమేనని, మద్రాసు రాష్ట్రంలో వున్నట్టు మన రాష్ట్రంలో రోడ్లు బాగా లేవని, ఇక్కడ పంట భూములు తక్కువని, నల్లరేగడి పట్టి పారవంతమైన వ్యవసాయ ప్రదేశమని, పిరికి భూములు గనుక రోడ్లు వేసి వాటి దెబ్బతిని పాడవకుండా వుంటాయని, నిర్దిష్ట ప్రమాణంలో కల్వర్టుల నిర్మాణం జరిగినదని, అందువేత హెచ్చు లోడ్ బండ్లను నడపడానికి వీలుండడం లేదని వివరించారు.

సభలో శ్రీ పెనమలూరి కేశవరావు, శ్రీ ఏ. ఎస్. ఎస్. రాజు మాట్లాడారు.

చేబ్రోలు వద్ద పశువుల కేంద్రం

మంత్రి శ్రీ రాఘవులుచే ప్రారంభోత్సవం

ఏలూరు, అక్టోబరు 10— ఇక్కడకు 20 మైళ్ళ దూరంలోగల చేబ్రోలు వద్ద పశువుల కేంద్రానికి రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ఇటీవల ప్రారంభోత్సవం చేస్తూ, ఈ కేంద్రం గ్రామీణుల అవసరాలను తీర్చగలదని అన్నారు.

గ్రామాలలో పశువులను డబ్బుతో సమానంగా చూస్తారని, అందువల్ల వీటి ఆరోగ్యానికి ఎక్కువ శ్రద్ధ వహించాలని శ్రీ రాఘవులు విజ్ఞప్తి చేశారు. పశువుల వ్యవసాయ క్షేత్రాన్ని ప్రారంభిస్తే ప్రభుత్వం సహాయం చేస్తుందని శ్రీ రాఘవులు అన్నారు. దేశంలో పశుసంపద అభివృద్ధిపై ఆధారపడి వున్నదని, త్వరలో గ్రామాల పశుసంపద అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

పశువుల డాక్టరీకరణాన్ని ఇవ్వగలరని శ్రీ దావులూరు సూర్యనారాయణకు మంత్రి అభివందనం తెలిపారు.

ఈ ప్రారంభోత్సవానికి జానపద నృత్యం శ్రీ అల్లూరి కృష్ణారావు అధ్యక్షత వహించారు.

వర్షంచి శ్రీ కె. రాజగోపాలరావు వందన సమర్పణ చేశారు.

అక్టోబర్ తొమ్మిదవ తేదీన పంజాలో జరిగిన వ్యాపారులు సమావేశం గోవా, డామన్, డయ్యూ లాంటి పోర్చుగీసు ఆధీనంలోని ప్రాంతాలను విలీనం చేయడానికి తీర్మానించింది.

'దేశభక్తి' శతజయంతి

ఏలూరులో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబర్ 10— కొండా వెంకటప్పయ్య పంతులు శతజయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఇటీవల ఇక్కడొక సభ జరిగింది. ఈ సభకు డాక్టర్ శంకర శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. దేశభక్త జీవిత చరిత్రమ యువకులకు తాను అనుసరించవలసినదని ఆయన అన్నారు.

శ్రీ పెనుమత్స్యయ్య పంతులుగారి అనుచరులు దీక్షలనే ఆంధ్రులు రాజకీయంగా పోరాడుతున్నారని ఆయనతో పరిపయంగల శ్రీ ఏ. రాజేశ్వరరావు ఈ సందర్భంలో అన్నారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు, తెలుగు పత్రిక రచనకు ఆయన చేసిన సేవలను శ్రీ రాజేశ్వరరావు గుర్తుకు తెచ్చారు.

స్వర్గీయ వెంకటప్పయ్యగారితో వల్లిపాత కుటుంబంగల శ్రీ పంతుల సరళ రామయ్య పంతులుగారి సేవలను పేర్కొన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ పి. రామకృష్ణారావు సందర్భసమర్పణం చేశారు.

శ్రీమతి శాంతాబాయి అభ్యర్థిత్వం

కల్వకుర్తి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని సమర్థన

హైదరాబాద్, అక్టోబర్ 10— కల్వకుర్తి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. రమణారావు నేడొక ప్రకటన చేస్తూ, కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెసు వారుల సమావేశం జరిగిందనగా నిజంకాదన్నారు.

రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా స్థానికుని నిలబెట్టాలని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించడం కూడా జరగలేదని ఆయన తెలిపారు.

గతంలో రెండుసార్లు అనగా 1971 శ్రీమతి శాంతాబాయి ఎన్నుకొన్న స్థానిక ప్రజలు మూడవసారి కూడా ఎమ్మెల్యేగా వారికి ఉత్సాహంతులై వున్నారని ఆయన ఉద్ఘాటించారు.

ఎ. కోడూరులో రెండు గడ్డివాములు దగ్ధం

పెద్దాపురం, అక్టోబరు 10— ఇక్కడకు అయిదుమైళ్ళ దూరాన గల ఎ. కోడూరులో అయిదవ తేదీ రాత్రి రెండు గడ్డివాములు అగ్ని ప్రమాదానికి గురయి దగ్ధమైనాయి. సిద్ధాంతం అగ్నిమాపకదళం వారు వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

వర్గీకృత ప్రకటనలు

నారు అమ్మకమునకు

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కంచికచర్లలో మొవనాను అమ్మబడును. కావలసిన వారు కంచికచర్ల డీపో అయిల్ బంకులో సంప్రదించుకోగలరు.

పెండరు నోటీసు

కనుమూరు గ్రామ పంచాయితీ

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, కనుమూరు గ్రామపంచాయితీ ఏరియాలోని ఈ క్రింద పేర్కొనబడిన పనులు చేయుటకు ది 17-11-66 న తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఈ దిగువ సంతకముచేసిన వారిచే సీలు వేసి పెండరు పిలిస్తున్నారు. వెంటనే పెండరు అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తెరవబడును. ప్రతి పెండరు తోటి రు. 100/-లు డి. పి. ధరావత్తు తీసి పెండరు దాఖలు చేయవలయును. పెండరు పెండరు ఫారం లేక అన్న పెండర్లు నిర్ణీత కవరులో ఉంచబడి నిర్దేశించిన పెండరు ఫారం కాకుండా మిగతా సమాచారములు అన్నీ తెలియజేయవలెను.

ఎస్టిమేట్ వివరం: 1. 3, 4 నెంబర్లు బజారుకు వైడ్నింగ్ తవ్వుట

స్టిమేటు మొత్తం: రు. 235/-

డి. పి.: రు 16/-లు.

పోస్టల్ నెంబరు: 2. హనుమాన్ రోడ్డు నకు ఎల్బీడబ్లేయిడ

స్టిమేటు మొత్తం: రు 2,100/-

డి. పి.: రు. 185/-

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆకాశవాణి

బుధవారం, అక్టోబర్ 12

విజయవాడ 357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.50 బజారు రేట్లు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 8.30 హైదరాబాద్ వలె, మ॥ 11.45 ఉన్నత పాఠశాలకు 12.05 లలితవిద్యా సుధ, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలితసంగీతం, సద్యఃప్రసారం, 6.05 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 పంట పనులు, 7.15 దీక్ష, 7.45 లలితసంగీతం, 8.00 నాటిక, 8.30 చిత్రతరంగిణి, 9.20 విరామసంగీతం, 9.45 అమృతవాణి.

హైదరాబాద్-ఎ 405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.45 నాట్యమిత్తాలకు, 6.50 వాద్యగోష్ఠి, 7.15 పాట్రిస్వామి, 8.30 పి. శంకరయ్య అయిల్, 11.45 ఉన్నత పాఠశాలకు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.40 ఎ ప్రత్యేక పి. 2.00 లలిత సంగీతం, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 లలిత సంగీతం, 5.50 సద్యఃప్రసారం 6.11 పాతతీయ వాద్యబృందం 6.25 ముఖ్యప్రకటనలు, 6.30 వ్యాపారులకు విజ్ఞప్తులు, 7.10 దీక్ష, 7.30 భారత దర్శనం, 7.41 కాలచక్రం, 7.55 విరామ సంగీతం, 8.00 టక, 8.30 చిత్రతీపము 9.45 పి. శంకరయ్య అయిల్.

హైదరాబాద్-బి 39.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 11.45 గ్రామం, సా॥ 12.30 హైదరాబాద్ ఎ వలె 2.10 గ్రామం, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.20 విరామసంగీతం, 9.45 పట్టాభిరామస్వామి

మద్రాస్-ఎ 416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సంగీతగానం, 7.00 ఉదయ రాగం, 7.30 సంగీతామృతం, 9.00 చిత్రగానం, 9.30 ఎస్. ఎస్. కార్డు, 10.00 మధురగీతి జి ఎస్ పజి 10.31 మధురగీతం, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 12.30 ఎస్. ఎ వలె. 1.41 వాద్యగోష్ఠి, సా॥ 5.30 టి. ఎస్. సారంగపాణి, 6.20 చిత్రగానం, 6.40 [illegible] 7.30 [illegible] 8.15 [illegible] 8.30 [illegible] 9.45 [illegible] 10.30 చిత్రగానం, 11.00 మహా జపం [illegible]

మద్రాస్-బి 211.3 మీ (1420 కిలో సై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె. 7.15 సంగీత మంజరి. 7.30 మద్రాస్ ఎ వలె. మ॥ 1.00 పాశ్చాత్య సంగీతం [illegible] 6.40 టి. ఎస్. వరద స్: వయోలిన్. 7.15 చిత్రగానం 8.00 "కల్పనాక జూనా" [illegible] 8.30 వాద్యగోష్ఠి 20 విరామసంగీతం. 9.4 మద్రాస్ ఎ వలె.

కదిరి తాలూకాలో వందకు జిల్లేంద్రాలు

భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన

కదిరి, అక్టోబరు 10—కరవు కాటకాలకు గురయిన కదిరి తాలూకా ప్రజలకి వంద గంజి కేంద్రాలను నెలకొల్పి అదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించినది. జిల్లా కలెక్టరు ఈ గంజి కేంద్రాలను నిర్వహించడానికి భారత్ సేవక్ సమాజ్‌ను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టరు శ్రీ వి. నారాయణరావు, ఆర్.డి.ఓ. శ్రీ జి నాగభూషణం, రాయలసీమ భారత్ సేవక్ సమాజ్ కరవు నివారణ శాఖ కార్యదర్శి, తహశీల్దారు, శ్రీ శేషయ్య తాలూకా సమాజ్ కన్వీనరు అయిదన ప్రావేట్స్ బంగళాలో సమావేశమై కదిరి తాలూకాలోని అయిదు ప్రాంతాలను గంజి కేంద్రాలను భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యాన నిర్వహించడానికి ఏర్పాట్లు గురించి చర్చలు జరిపారు.

రాయదుర్గం తాలూకాలో కూడా గంజి కేంద్రాలను సమాజ్ నిర్వహించాలని కోరి పత్రికలు గోడమీదలను కేటాయించారని శ్రీ [illegible]రావు తెలిపారు. శ్రీ జి. నాగభూషణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినట్లు వారి జిల్లా కలెక్టరును అభినందించారు.

భారత్ సేవక్ సమాజ్ ప్రతిరోజూ ఈ గంజి కేంద్రాలను అవసరతనుబట్టి లేక వక్రమంగా నిర్వహించి కరవు బాధితులకు సేవచేసి ప్రజలు, ప్రభుత్వం ఆదరణను చూరగొనవి సమాజ్‌కు పేరు ప్రతిష్ఠలను తేగలని ఆయన విజ్ఞప్తి చేశారు.



పశ్చిమపాకిస్తాన్ నుంచి వచ్చిన నూరుమంది ముస్లిం యాత్రికులు పంజాబ్‌లోని హర్దోతలాలో గల హజ్రత్ ఖ్వాజా మహమ్మద్ దివాన్ చిష్టి సమాధివద్ద ప్రార్థనలు జరుపుతున్నప్పటి దృశ్యం

ఆహార ధాన్యాల దిగుమతులకు కేంద్రమంత్రి సమర్థన

కోయంబత్తూరు, అక్టోబర్ 10—కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆహార ధాన్యాలదిగుమతులను సమర్థించారు. వర్షాభావం వల్ల దేశంలో ఐదు సంవత్సరాల పరిస్థితి ఏర్పడడంతో ఆ చర్య అనివార్యమైందని ఆయన అన్నారు.

ఇక్కడికి సమీపాన కంగాయంలో నిన్న జరిగిన బహిరంగ సభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ వల్లభజెండా ప్రదర్శనకు, జండాలు అర్థరహితమైనవని విమర్శించారు.

ఒక్క దిగుమతుల వల్లనే క్లిష్టస్థితిని అధిగమించగలిగామని ఆయన అన్నారు.

భవిష్యత్తులో దిగుమతులపై ఆధారపడడాన్ని క్రమంగా తగ్గించడంకోసం ఆత్మగౌరవమైన సాధనసంపత్తిని సద్వినియోగంచేసి అధికోత్పత్తి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

యాభైవేలమంది పైగా ద్రవిడ మున్నేత్ర కజగం వలంటీర్ల వల్ల జెండా ప్రదర్శన జరిపారు.

"స్వదేశీభావం" పెంపుదలకు దేశవ్యాప్తంగా ఉద్యమం

భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించడానికి ఢిల్లీ సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 10 — జాతీయ సమైక్యతలను ప్రజల్లో స్వదేశీభావన, స్వయం సమృద్ధి, ప్రేరేపించడానికి దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించాలని భారత సేవక్ సమాజ్ నిర్ణయించింది.

గత రెండు రోజులుగా సర్వసభ్య సమావేశంలో జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకోబడింది.

విద్యా సంస్థల ఆవరణలోను, పట్టణాలలోను శాంతి భద్రతలు పరిరక్షించడంలోనూ విద్యార్థులకు ఈ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ఉద్రేకపూరితులైన ప్రజల హింసా చర్యల వల్ల జాతీయ సంపదకు నష్టంవాటిల్లినందుకు ఈ కౌన్సిల్ విచారం వ్యక్తం చేసింది.

దేశంలో విద్యార్థుల అల్లర్లను తగ్గించడానికి ఒక ప్రత్యేక పద్ధతిని రూపొందించాలని, వానైతిక, ఆధ్యాత్మిక స్థాయి పెంచడానికి పాఠ్యక్రమంలో ప్రత్యేక ప్రాముఖ్యమివ్వాలని ఈ కౌన్సిల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

దేశంలో ఆహారోత్పత్తి కార్యక్రమానికి సక్రియ దోహదం చేయాలని, దేశంలోవివిధ ప్రాంతాలలోప్రజాఇబ్బందులపరిశీలన కేంద్రాలను నెలకొల్పి ప్రభుత్వసహాయంతో వాటిని పరిష్కరించడానికి కృషిచేయాలని మరొక తీర్మానంలో ఈ కౌన్సిల్ సాంఘిక సేవకులకు విజ్ఞప్తిచేసింది.

వ్రణాశికలో సాంఘిక సేవా సంస్థలకు కొన్ని సమాజ సంక్షేమ కార్యక్రమాలను కేటాయించాలని ఈ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది.

భారతసేవక్ సమాజ్ సంక్షేమకార్యక్రమాలనుముందుకు నడపడానికి తమ జీవితాలను అంకితంచేసిన కార్యకర్తలతో ఒకసంఘాన్ని నెలకొల్పాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు.

విశాఖపట్నంనుంచి అసెంబ్లీకి పోటీ

టౌన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సూర్యారావు అభ్యర్థిత్వం

హైదరాబాద్, అక్టోబర్ 10— విశాఖపట్నం టౌన్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సింగవరపు సూర్యారావు విశాఖపట్నం ఒకటవ నెంబరు నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోటి చేయడానికి పార్టీ టిక్కెట్టు కోసం నేడు ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో దరఖాస్తు దాఖలు చేశారు.

శ్రీ సూర్యారావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ టౌన్ కాంగ్రెసు కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఉపాధ్యాయుల వియోగాలపై కొత్త పరిపాదన

ఘనవాదం విరసన

హైదరాబాద్, అక్టోబర్ 10— ఉపాధ్యాయుల వియోగాల విషయమై హైదరాబాద్ జిల్లాపరిషత్తు చేసిన నూతనమ శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రామచారి ప్రతిపాదించారు.

ఉపాధ్యాయులను స్వస్థలాలలో అట్టిపెట్టకుండా దూరప్రదేశాలలో నియమించాలన్న ప్రతిపాదనను ఆమోదించడానికి హైదరాబాద్ జిల్లా పరిషత్తు రేపు సమావేశం కానున్నది.

అట్టి చర్య అవాలోచితమైనదని ఆయన అభిప్రాయపడినదని ఒక ప్రకటనలో శ్రీ రామచారి విమర్శించారు.

జనరల్ ఎన్నికలు జరగనున్న సమయంలో అట్టి చర్యను తలపెట్టడం తీవ్రమైన అసమానతను కలిగించగలదని ఆయన హెచ్చరించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందిగా ఆయన జిల్లా పరిషత్తు సభ్యులను కోరారు.



లెకో గృహములకు, హోటళ్ళకు పొగరాకుండా ఉపయోగపడే బొగ్గు,
LECO
శక్తివంతముగల గృహసంబంధమైన బొగ్గు
నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్, నైవేలి.

క్రీడాభిరామం

హైదరాబాద్ బ్లూస్‌పై స్టార్‌లెట్స్ గెలుపు

హైదరాబాద్, అక్టోబర్ 10— నేరిక్కడ పరేడ్ మైదాన్ లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్న మొయినుద్దౌలా గోల్డ్ కప్పు జూనియర్ క్రికెట్ టోర్నమెంటు పోటీలో మొదట ఇన్నింగ్స్‌లో ఇండియన్ స్టార్‌లెట్ జట్టు సాధించిన 421 పరుగులకు బదులు హైదరాబాద్ బ్లూస్ జట్టు 274 పరుగులు సాధించింది. లంచ్ సమయానికి ఎనిమిది వికెట్లు ముందు బ్లూస్ వికెట్లన్నీ పడిపోయాయి.

నిన్న రాత్రి ఆట ఆరంభపు నాలుగువికెట్ల నష్టానికి 191 పరుగులు సాధించిన హైదరాబాద్ జట్టు నేడు తిరిగి ఆట ప్రారంభమైన పిదప శేషం 83 పరుగులకే పూర్తిగా అవుట్ అయిపోయింది.

దేవ్‌ముఖర్జీని రాజేంద్రపాల్ బౌల్‌చేసే వరకు ఆయన 82 పరుగులు చేశాడు. వెంకటరాఘవన్ 34 పరుగులతో అవుటు కాలేదు.

ఆనందరుక్ల 29.5 ఓవర్లకు మూడు వికెట్లు పడగొట్టాడు.

ఆంధ్రప్రదేశ్ శీర్షికలు

ఖరదంతు

విజయవాడ, అక్టోబర్ 10—

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	310.00
పాతవి	375.00
కాకినాడలో కొత్తవి	280.00
పాతవి	370.00
రాజమహేంద్రవరం పాతవి	350.00
కొత్త	275.00

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	350.00
„ 10 గ్రాములు	3.55

నిత్యం ధరలు

వంట్లు (కిలో) 100 కిగ్రా	76.93
అక్కట్ట	69.48

ధాన్యం ధరలు

అక్కట్ట 75 కిగ్రా	29.21
వంట్లు (కిలో)	31.21

అపరాలు

పెసలు 100 కిగ్రా	72.00
మినుములు	120.00
పెసర	99.00
శనగలు	140.00
పేడుశనగనూనె	415.30
పేడుశనగపప్పు (పాతది)	193.75
పేడుశనగకాయ (కొత్తది)	78.26

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబర్ 10— శ్రీ కె.జయప్రకాష్‌రావు అండ్ కో వారి వద్ద నేటి దరవరలు తుదిదంగా వున్నాయి (ఫోన్ నెం.43989).

(దరలు 100 కె. జి. లకు)

వరుసు	118.00 123.00
కందులు	80.00 88.00
ఎర్రకందులు	75.00 82.00
పెసలు	103.00 108.00
మినుములు	120.00 123.00
శనగలు	158.00 162.00
పల్లి ఉలవలు	85.00 90.00
తెల్ల ఉలవలు	80.00 82.00
నెల్లం	55.00 80.00
తైదలు	61.00 68.00
మిర్చి	450.00 725.00
దంతపండు	125.00 175.00
నువ్వులు (ఎర్రవి)	180.00 185.00
ఉల్లిగడ్డలు	38.00 45.00
ఆముదాలు	125.00 128.00
నువ్వులు (తెల్లవి)	190.00 240.00
వత్తిగింజలు	74.00 84.00
పెద్ద కందిపప్పు	116.00 118.00
చిన్న కందిపప్పు	105.00 107.00
పెసరపప్పు	115.00 128.00
పసియాలు	180.00 255.00
ఇలాతికాయ (కొత్తది)	90.00 108.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	250.00 255.00
ఇలాతిపలుకులు (చిన్నవి)	90.00 170.00
ఇమదాలు	130.00 138.00
మినపపప్పు	156.00 158.00
గోధుమలు	135.00 150.00
ఎర్ర గోధుమలు	100.00 105.00
పక్కగోధుమలు	125.00 130.00
పెసరపప్పు	132.00 131.00
పలుకు నూనె	42.50 —

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, అక్టోబర్ 10.

తుపగనూనె	390.00
ఆముదంనూనె	330.00
పేడుశనగనింది	43 50
పేడుశనగపప్పు	156 00

నెల్లూరులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిరసన దినోత్సవం

నెల్లూరు, అక్టోబరు 10— కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంస్థలు, ఫెడరేషన్ సంస్థల మొన్న ఇక్కడ నిరసన దినాన్ని జరిపారు. ఆహార ధాన్యాల వ్యాపారం, బ్యాంకి, నూనె పరిశ్రమల జాతీయకరణ మొదలైన వాటితో ఈ సంస్థలు నిరసనదినాన్ని జరిపినవి. సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ కె. ఎస్. సుందరరాజారావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. జి. కృష్ణమూర్తి నిరసన ఉద్యమాన్ని గురించి వివరించారు. ప్రతిపక్షాలు తలపెట్టిన బంద్ ఉద్యమంలో పాల్గొనవలసిందిగా రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. రామకృష్ణయ్య ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు సుందరరామయ్య, ఎస్. జయరామారావు, వై. శ్రీనివాసరావు ఈ సందర్భంలో ప్రసంగించారు.

రేపల్లెలో వింత దొంగతనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, అక్టోబర్ 10— స్థానిక స్టాంపు వెండరు శ్రీ కామరాజగడ్డ రామారావు మొన్న క్యాష్‌బాక్సును ముందుపెట్టుకొని ఏదో వ్రాసుకొంటున్న సమయంలో ఒక అపరిచిత వ్యక్తి లోపలికివచ్చి తనకు వంద రూపాయల చిల్లర కావలెనని అడిగాడు. వ్రాతపటమీద వున్న స్టాంపువెండరు పరే చిల్లర ఇస్తాను కూర్చోమనగా ఆ వ్యక్తి కూర్చొని ఒక వక్క (పలుకుకాయ) ను స్టాంపువెండరుకు ఇచ్చాడు. ఆయన దవిడి నోటిలో వేసికొన్న రెండు నిమిషాలలో స్పృహతప్పి పడిపోయాడు. ఈ లోగా ఆ వ్యక్తి క్యాష్‌బాక్సులోగల రు. 805 లు తీసికొని పారిపోయాడు.

రేపల్లె పోలీసువారు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

గత నెలలో సింహాచల దేవస్థానం రాబడి

విజయనగరం, అక్టోబర్ 10 — గత నెలలో శ్రీ సింహాచల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానానికి వచ్చిన రాబడి తుది వివరంగా వున్నది: దేవాలయం రాబడి: రు. 49,194.77. రహదారిద్వారా: రు. 23,313.53. పర్మిట్ స్టేషనుమీది: రు. 24,570.17. మొత్తం: రు. 97,078.47.

ఉపాధ్యాయుల వియోగాలపై కొత్త పరిపాదన

ఘనవాదం విరసన

హైదరాబాద్, అక్టోబర్ 10— ఉపాధ్యాయుల వియోగాల విషయమై హైదరాబాద్ జిల్లాపరిషత్తు చేసిన నూతనమ శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రామచారి ప్రతిపాదించారు.

ఉపాధ్యాయులను స్వస్థలాలలో అట్టిపెట్టకుండా దూరప్రదేశాలలో నియమించాలన్న ప్రతిపాదనను ఆమోదించడానికి హైదరాబాద్ జిల్లా పరిషత్తు రేపు సమావేశం కానున్నది.

అట్టి చర్య అవాలోచితమైనదని ఆయన అభిప్రాయపడినదని ఒక ప్రకటనలో శ్రీ రామచారి విమర్శించారు.

జనరల్ ఎన్నికలు జరగనున్న సమయంలో అట్టి చర్యను తలపెట్టడం తీవ్రమైన అసమానతను కలిగించగలదని ఆయన హెచ్చరించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించవలసిందిగా ఆయన జిల్లా పరిషత్తు సభ్యులను కోరారు.

కృతజ్ఞత

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తిగారికి, ఈ నెల 5వ తేదీని జరిగిన అజాత సన్మాన సందర్భంలో సకాలంలో విలువైన విగ్రహాన్ని తయారుచేసియిచ్చిన శ్రీ రాజాబాబు నాగప్పగారికి, సావనీర్‌లో ప్రచురించేందుకు తమ అభినందనలు పంపించిన మహనీయులకు, సన్మానం అత్యంత వైభవోపేతంగా జరిగేందుకు అన్నివిధాల సహకరించిన సంఘాలకు, వ్యక్తులకు, శుభాకాంక్షలు పంపిన పెద్దలందరికీ మా హృదయపూర్వకాభివందనములు అందజేస్తున్నాం.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి

సన్మాన సంఘం, పాలకొల్లు.

"ఉత్పత్తి ప్రతి ఒక్కరి కర్తవ్యం"

టెలిగ్రామ్స్: కాకినాడ - విజయనగరం "సర్వారాయ"

టెలిఫోన్స్: కాకినాడ 200, విజయనగరం 369

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: బీచ్ రోడ్డు, కాకినాడ.

అనుమతిపొందిన మూలధనం: Rs. 1,00,00,000/-

చెల్లించిన మూలధనం: Rs. 36,07,960/-

అధునాతన యంత్రాలతో అమర్చబడినది మరియు మేలిరకం నంబరు నూలు వాడకానికి వీలుగా రూపొందించబడినది.

కాకినాడలో లైసెన్సు పొందిన కదుళ్ళు: 28,092

విజయనగరంవద్ద లైసెన్సు పొందిన కదుళ్ళు: 25,000

తయారు చేయుచున్న నూలు నంబర్లు:

NF 2, NF 17, NF 22, NF 34, NF 38, NF 42, NF 50, NF 52, NF 68.

మేలిరకం నూలుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత మగ్గాల అవసరాలను తీరుస్తున్న సుప్రసిద్ధ సంస్థ.



డైరెక్టర్ల బోర్డు:

శ్రీ బిక్కిన వెంకటరత్నము (చైర్మన్)
శ్రీ జి. ఆర్. గోవిందరాజులునాయుడు
శ్రీ ఎన్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు
శ్రీ పట్టిసీమటి పట్టాభిరామన్న
శ్రీ ఎన్. బి. పి. వి. చలపతిరావు
శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు
శ్రీ ఎన్. బి. పి. వి. రామమోహనరావు
శ్రీ చందలాడ వీరభద్రరావు
శ్రీ మద్ది సుదర్శనం (I. F. C. Nominee)
శ్రీ అప్పన్నదొర M. L. C.

మేనేజింగ్ ఏజంట్లు:

ది సర్వారాయ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్, కాకినాడ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.

నిరుడు షెడ్యూల్డ్ బ్యాంకుల వ్యాపారం తగ్గిపోయిందట

—రిజర్వు బ్యాంకు రిపోర్టులో వెల్లడి

బొంబాయి, అక్టోబరు 10—

రిజర్వు బ్యాంకు 1965 లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ బ్యాంకుల వ్యాపారం (స్టేట్ బ్యాంకుతో సహా) ఈ సంవత్సరం అంతకు ముందు సంవత్సరంకంటె తక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది.

షెడ్యూల్డ్ బ్యాంకుల డిపాజిట్లు, ఋణాలు (విదేశాలలో ఉన్న ఆస్తులను కూడ కలుపుకొని) 1964 సంవత్సరంలో క్రమంగా 346.7 కోట్లు, 273.1 కోట్లు ఉంటే 1965 లో 333.9 కోట్లు, 248.1 కోట్లు ఉన్నాయని తెలుస్తున్నది.

ఈ బ్యాంకుల డిపాజిట్లు మొత్తం కలసి 3473.36 కోట్లు ఉన్నాయి. ఇవి గత ఆయిదు సంవత్సరాలలో సంవత్సరానికి సదిగాతం ఎక్కువను నూచించుతున్నాయి. 1951 లో ఈ డిపాజిట్లు మొత్తం 903.47 కోట్లమేరకే ఉండేవి. బ్యాంకు ఋణాలు 1961లో 2180.29 కోట్లు ఉన్నాయి. అదే ఋణాలు 1951 లో 820.90 కోట్లు మేరకు మాత్రమే ఉండేవి.

బ్యాంకులు చెల్లించిన మూలధనం 1964లో 33.4 కోట్ల నుంచి 1965లో 33.3 కోట్ల వరకు పెరిగింది.

బ్యాంకుల ఆదాయం అర్థ కూడా ఏపరీతంగా పెరిగిపోయింది. 1951 లో క్రమంగా 52.8 కోట్లు, 52.6 కోట్లు ఉంటే, 1961 లో క్రమంగా అది 202.5 కోట్లు, 207.5 కోట్లకు పెరిగింది.

నిజామాబాద్ మార్కెటింగ్ సొసైటీ

పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, అక్టోబర్ 10— నిజామాబాద్ సహకార మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు మొన్న శ్రీ శివరావు అధ్యక్షతన జరిగాయి. సూతన సంవత్సరానికి ఈ కింది పాలకవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ కాశీనాథరావు ముసాఖ్కర్, ఉపాధ్యక్షులు: శ్రీ మెహబూబ్ రెడ్డి. డైరెక్టర్లు: శ్రీయుతులు శంకరరావు, గంగాధర గుప్త, జయవంతరావు, బుచ్చారెడ్డి, మొహమ్మద్ అబ్దుల్ రజాక్, శంకర్, వరహారావు, వెంకటరామయ్య, గంగారాం.

కృష్ణాజిల్లా ఆహార ధాన్యాల సలహా సంఘ సమావేశం

విజయవాడ, అక్టోబర్ 10— కృష్ణాజిల్లా ఆహార ధాన్యాల సలహాసంఘం మొన్న ఇక్కడ నెలవారీ సమావేశం జరిగింది. కరచిన మూడు మాసాల నుంచి పుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బియ్యాన్ని జిల్లాలో అమ్మకానికై ప్రవేశపెట్టలేదు. మిల్లు నుంచి లభించే రేటుకంటే కార్పొరేషన్ ద్వారా అమ్మే బియ్యం రేటు ఎక్కువ. మిల్లర్ల నుంచి చిల్లర వర్తకులకు సరాసరి బియ్యాన్ని విడుదల చెయ్యాలని నిర్ణయించబడింది.

అక్టోబర్ రెండవ వారంలో మిల్లర్ల నుంచి చిల్లర వర్తకులకు సరాసరి బియ్యం విడుదలచేస్తారు.

మచిలీపట్నం, అక్టోబర్ 10—కృష్ణాజిల్లాలోని అనావృష్టి ప్రాంతాలైన తిరువూరు, నిమ్మనపేట, నూజివీడు, నందిగామ, కంచికచర్లలలో లక్ష రూపాయల వ్యయంతో త్రిమ్మించడంచిన 21 మైళ్ళ రోడ్లకుగాను సెప్టెంబర్ ఆఖరుకు 13½ మైళ్ళ రోడ్లను నిర్మించడం జరిగింది. రు. 1.97 లక్షల రూపాయల వ్యయంతో 1,632 బావులను లోతుచేయడం జరిగింది. ఈ మొత్తాలను రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది.

సెప్టెంబర్ నెలలో కృష్ణాజిల్లాలో 1354.5 మిల్లీమీటర్ల వర్షం పడింది. కడచిన సంవత్సరం ఇదేనెలలో 2173.6 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

కృష్ణాజిల్లా పోలీసుల క్రీడోత్సవాలు

బందరు, అక్టోబర్ 10— కృష్ణాజిల్లా పోలీసుల క్రీడోత్సవాలు ఇక్కడి జిల్లా పోలీసు మైదానంలో మొన్న జరిగాయి. పోలీసు రివ్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. నారాయణస్వామి పోలీసు ప్రదర్శించిన వివిధ విన్యాసాలను అనక్తితో తిలకించి వందన స్వీకారం చేశారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి పాన్నయ్య అహ్వానితులకు స్వాగతం పలుకుతూ శాంతిభద్రతలు నెలకొల్పే విషయంలో పోలీసులు సాధించిన ప్రగతిని వివరించారు.

డి. ఐ. జి శ్రీ ఆర్. నారాయణస్వామి పతకం అధ్యక్షత వహించిన కేంద్రపరిస్థరణాధికారి శ్రీ డి. వి. రెడ్డి ప్రసంగిస్తూ, వచ్చే సంవత్సరం ఆర్.ఎ.ఫ. రెండు సీజన్‌లలో మొత్తం 80 లక్షల ఎకరాలలో హెచ్చురాలందినట్లే పరిసంపదలను పరిరక్షించడానికి కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలియజేశారు.

ఆహార పరిశోధన కృషిని నిర్వహించడంలో చతుర్థ ప్రణాళిక కాలంలో ఫోర్డ్ ఫౌండేషన్ నుంచి విశేష సహాయం లభించగలదని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

మూడు రోజులపాటు జరుగనున్న ఈ సమావేశానికి దక్షిణ రాష్ట్రాల నుంచి, ఫోర్డ్ ఫౌండేషన్ నుంచి, అమెరికా సహాయ సంస్థ నుంచి వందమందిపైగా ప్రతినిధులు హాజరైనారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల పురోగతిని ఈ సమావేశం సమీక్షిస్తుంది.

సెంట్రల్ స్టోర్స్‌కు రు 90 వేల లాభం

నిజామాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, అక్టోబరు 10— ఇక్కడి కేంద్ర కొనుగోలుదారుల సహకార స్టోర్సు కార్యవర్గం సమావేశం మొన్న జరిగినది. అమ్మకాలన్ని పోను స్టోర్సుకు ఈ సంవత్సరం రు 90 వేల లాభం లభించినట్టు వివేదికలో పేర్కొన్నారు.

ఇంతవరకు బిజినెస్ మేనేజరుగా వున్న శ్రీ జనార్దనరావును స్టోర్సుకు స్పెషల్ ఆఫీసరుగా నియమిస్తూ సహకార సంఘాల డైరెక్టరు జారీచేసిన ఉత్తరువు కార్యవర్గానికి అందినది.

(1 వ పేజీ తరువాయి)

సభకు అధ్యక్షత వహించిన కేంద్రపరిస్థరణాధికారి శ్రీ డి. వి. రెడ్డి ప్రసంగిస్తూ, వచ్చే సంవత్సరం ఆర్.ఎ.ఫ. రబీ సీజన్‌లలో మొత్తం 80 లక్షల ఎకరాలలో హెచ్చురాలందినట్లే పరిసంపదలను పరిరక్షించడానికి కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలియజేశారు.

ఆహార పరిశోధన కృషిని నిర్వహించడంలో చతుర్థ ప్రణాళిక కాలంలో ఫోర్డ్ ఫౌండేషన్ నుంచి విశేష సహాయం లభించగలదని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

మూడు రోజులపాటు జరుగనున్న ఈ సమావేశానికి దక్షిణ రాష్ట్రాల నుంచి, ఫోర్డ్ ఫౌండేషన్ నుంచి, అమెరికా సహాయ సంస్థ నుంచి వందమందిపైగా ప్రతినిధులు హాజరైనారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమాల పురోగతిని ఈ సమావేశం సమీక్షిస్తుంది.